**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 97003 70499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



A.P VISION TV

**టీవీ రిపోర్టర్లు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం : 97003 70499

యండీ. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు ఆదివారం 05-10-2025 సంపుటి : 11 సంచిక : 235 పేజీలు : 8 వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా

ఒక్కో డ్రైవర్ ఖాతాలో 15వేలు జమ

గత ప్రభుత్వ హయాంలో ఆటోడ్రైవర్ల వెతలు చూశాం

అందుకే ఆర్థికంగా ఆదుకోవాలని నిర్ణయించాం

ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్న సిఎం బాబు

రోడ్ల గుంతలను పూడ్చడంతో ప్రమాదాలు నివారించామన్న పవన్







విజయవాడ,అక్టోబర్4: ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ఎపి సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ శనివారం ప్రారంభించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉండవల్లి నుంచి ఆటోలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చేరుకున్నారు. అనంతరం రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లకు ఎన్నో కష్టాలు ఉన్నాయాన్నరు. ఆటో డ్రైవర్లందరికీ రూ. 15 వేలు ఖాతాల్లో జమ చేశాంమని ఆటో డ్రైవర్లకు ఇది నిజమైన పండగని అన్నారు. ఎవరూ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఆన్‌లైన్‌లోనే డబ్బులు జమ అవుతాయని తెలిపారు. చెప్పినట్లు చేసే ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమన్నారు. గతంలో రోడ్ల పరిస్థితుల కారణంగా ఆటో డ్రైవర్ల ఆదాయం అంతా వాహనాల మరమ్మతులకే ఖర్చయ్యేదని.. టిడిపి రోడ్లను బాగుచేయించామన్నారు. చెప్పిన రోజు చెప్పినట్లు పనిచేసే ప్రభుత్వం తమదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయవాడలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని చంద్రబాబు ప్రారంభించారు. లబ్దిదారులకు రూ.436 కోట్లను అందించారు. విజయవాడ ఉత్సవ్ బ్రహ్మాండంగా జరిగింది. ఓజీ సినిమా చూశారు.. దసరా పండగ చేసుకున్నారు. ఇవాళ ఆటో డ్రైవర్ల పండగలో ఉన్నాం. ఏ కార్యాలయానికి తిరగకుండా ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతున్న సందర్భమిది. గత ప్రభుత్వం ఎవరినీ పట్టించుకోలేదు. 2024 ఎన్నికలు నా చరిత్రలో ఎప్పుడూ చూడనిది. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిపించారు. ఇప్పుడు మంచి ప్రభుత్వం మంచి పనులు చేస్తోంది. 15 నెలల మా పాలనలో ఎన్నో పథకాలు తీసుకొచ్చాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. పింఛన్ల మొత్తాన్ని భారీగా పెంచి ఆదుకుంటున్నాం. పింఛన్ల కోసం రూ. 33 వేల కోట్లు ఖర్చు పెడుతున్న ఏకైక ప్రభుత్వమిది. ఇప్పుడు రోడ్లు బాగుపడ్డాయి. ప్రయాణాలకు ఇబ్బంది లేదు. ఉచిత ప్రయాణ సౌకర్యంతో మహిళలు సంతోషంగా ఉన్నారు. ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. ఆటో డ్రైవర్లలో చాలా మంది పేద వాళ్లే ఉంటారు. ఏడాదికి రూ. 15 వేలు ఇస్తే.. వారికి కొంత ఊరటగా ఉంటుంది. రోడ్లన్నీ అధ్వానంగా తయారైనా అదే ధోరణి. గతుకుల రోడ్లతో డ్రైవర్లు చాలా ఇబ్బంది పడ్డారు. ఈ సందర్భంగా ఒకటే హామీ ఇస్తున్నా. గత ప్రభుత్వంలో రోడ్లన్నీ గతుకులే గతుకులు.. మన ప్రభుత్వంలో ఎప్పుడూ ఆ పరిస్థితి రానివ్వం. మీకు ఎక్కడా వేధింపులు ఉండవు. జరిమానాల జీవోలను రద్దు చేస్తాం. కానీ, ఒక్కటే గుర్తు పెట్టుకోవాలి. తిరిగేటప్పుడు మీ కదలికలన్నీ సీసీ కెమెరాల్లో రికార్డు అవుతాయి. ఎలాంటి ఇబ్బందులు సృష్టించొద్దని కోరుతున్నా. అప్పుడు లా అండ్ ఆర్డర్ బాగుంటుంది. మీ జీవితాలే కాకుండా.. పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు తెలిపారు.కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. మంచి చేయడమే మా పని. దేశంలోనే తొలిసారిగా వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సుమారుగా 750 సేవలను నేరుగా అందిస్తున్నాం.

## ఆటో సోదరులను ఆదుకోవడానికే నగదు బదిలీ

### మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

విశాఖపట్నం,అక్టోబర్4: విశాఖ వీఎంఆర్‌డీఏ ఏరినాలో ఆటో డ్రైవర్ల సేవా పథకం కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల సేవా పథకం కింద ఈరోజు రూ. 15000 అందిస్తున్నామని తెలిపారు. ఆటో సోదరులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం 15 వేల రూపాయలను అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే ప్రభుత్వమని స్పష్టం చేశారు. వైసీపీ నేతలకు పీపీకి ప్రైవేట్ పరానికి అర్థం తెలియడం లేదని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో కేవలం 18శాతం మాత్రమే మెడికల్ కాలేజ్ పనులు జరిగాయని.. వాటితో మెడికల్ కాలేజి నిర్వహణ మొదలుపెట్టలేమని చెప్పారు. కేవలం జగన్మోహన్ రెడ్డి ఇంటికే పరిమితం అయిపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి రారని.. ప్రజా సమస్యలు పట్టించుకోరని.. ఏదో రకంగా యాగి చేయాలనే ఆలోచన చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఇప్పటికే ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని.. అయినా వారి మనస్తత్వాలు, వారి వ్యవహారాల ధోరణి మారలేదంటూ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి విమర్శలు గుప్పించారు. మరోవైపు.. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం పెద్ద బొడ్డేపల్లి మార్కెట్ యార్డ్ వద్ద 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సి.ఎం రమేష్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ఇచ్చిన ఖాకీ చొక్కాలను ధరించి ఆటోల్లో ప్రయాణించారు.

## ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

### శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే సాకారం

### కౌశల్ దీక్షాంత్ సమరోహలో ప్రధాని మోడీ

### బీహార్‌లో ప్రారంభించిన సిఎం నితీశ్ కుమార్




న్యూఢిల్లీ,అక్టోబర్4: ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత- కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు.ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు. అటు, బిహార్‌లోనూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రూ. 1,000 నెలవారీ (మిగతా 7లో )


## దసరా కానుకగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం..

రాజమండ్రి, అక్టోబర్ 4: రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాజమండ్రి కంబాల చెరువు చిరంజీవి బస్టాండ్ దగ్గర ఆటో డ్రైవర్లతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి మంత్రి నిమ్మల రామానాయుడు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్లు చేపట్టిన ర్యాలీలో మంత్రి కూడా ఆటో నడిపారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం దసరా కానుకగా ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ఇచ్చిందన్నారు.ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.15 వేలు అందిస్తున్నామని చెప్పారు. అర్హులైన డ్రైవర్లందరికీ ఏడాదికి 15వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. డ్రైవర్ల ఖాతాల్లో నేరుగా రూ. 436 కోట్లు జమ అయ్యాయి. గత వైసీపీ ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇస్తే, కూటమి ప్రభుత్వం 50 శాతం పెంచి రూ.15 వేలు అందిస్తోందన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.1,000 కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసిందని చెప్పారు. పాతవాహనాలపై గత ప్రభుత్వంలో 20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్‌ను కుదించి, రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు కూటమి ప్రభుత్వం ప్రయోజనం చేకూర్చిందని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో 11,915 మంది వాహనదారులకు గానూ రూ 17.87 కోట్లు అందిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## నక్సల్స్‌తో చర్చల్లేవ్.. లొంగిపోండి..

### అమిత్‌షా హెచ్చరిక

జగదల్పూర్: నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు.బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు.'కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు.బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రంలోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు.




## ఆటో డ్రైవర్లు ఆపద్బాంధవులు

### ఏ పనికైనా ఆటోలో వెళ్లాల్సిందే

### ఆటో వెనక కొటేషన్లు అద్భుతమన్న లోకేశ్



విజయవాడ,అక్టోబర్4: ఆటో డ్రైవర్‌ల మౌత్ పబ్లిసిటీకి వైనాట్ 175 అని అన్న వారిని 11కి దించారని మంత్రి నారా లోకేష్ అన్నారు. విజయవాడలో శనివారం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. డ్రైవర్‌గా నందమూరి తారక రామారావు, బాలయ్య, పవన్ కళ్యాణ్‌లు కూడా నటించారని గుర్తుచేశారు. 'ఆటో వెనుక ఉన్న కొటేషన్లు నేను ఎప్పుడు చదువుతాను. వర్షం ఎలా వస్తుందని పిల్లలు అడిగితే దేవుడు కురిపిస్తాడు అని చెప్పొద్దు... మొక్కనాటితే వర్షం దాని వల్ల కురుస్తుందని ఒక ఆటో డ్రైవర్ చెప్పారు... అందరూ బావుండాలి అందులో నేనుండాలి అని ఆటో డ్రైవర్ అనుకుంటారు' అని మంత్రి వెల్లడించారు. ఆటోలో బ్యాగ్ మర్చిపోతే ఆటోడ్రైవర్‌లు వాటిని జాగ్రత్తగా పోలీసులకు అప్పగిస్తారని లోకేష్ చెప్పారు. అంతేకాకుండా.. 'అప్పు చేసి కొన్నా ... నన్ను చూసి ఏడవద్దు' అంటూ కొన్ని కామెడీ కొటేషన్లు కూడా ఆటోల వెనక రాస్తారన్నారు. యువగళం అప్పుడు ఆటో డ్రైవర్‌లతో ప్రత్యేకంగా మాట్లాడారని తెలిపారు. ఆటో చార్జింగ్ పాయింట్లు కూడా ఏర్పాటు చేసి వారికి అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. గుంతలు లేకుండా చూడడం ద్వారా ఆటో ప్రమాదాలు నివారించామని మంత్రి తెలిపారు. వైసీపీ హయాంలో కుడిచేత్తో రూ.10 వేలు ఇచ్చి ఎడమ చేత్తో రూ.20 వేలు గ్రీన్ టాక్స్ రూపంలో లాగేశారని మండిపడ్డారు. మహిళలను కించపరిచేలా రోజా మాట్లాడారని... దానిపై రోజా వద్దకు హమీద్ భాషా వెళ్లాలనుకున్నారని.. అయితే ఆయన ఆటోను పోలీసులు సీజ్ చేశారని తెలిపారు. ఆయన్ను ఆదుకోవాలని చంద్రబాబు చెప్పారని గుర్తు చేశారు.పేదవాడి కారు ఆటో... చిన్న పిల్లలు స్కూలుకు వెళ్లేది ఆటోలోనే బస్సు, రైలు ఎక్కాలన్నా ఆటోలు ఉండాల్సిందే అని తెలిపారు. కార్మికులు డ్రైవర్లు తమ వాహనాలకు పూజ చేస్తారన్నారు. దసరా పండగ అయిన 3 రోజుల్లోనే ఆటో డ్రైవర్ల అకౌంట్‌లలో రూ.15 వేలు అందజేస్తున్నామన్నారు మంత్రి.

# సంపాదకీయం

ఆదివారం 05-10-2025

## సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీకి ఏమైంది

వారంలో ఐదు రోజులు పని.. ఐదు అంకెలకు మించిన జీతం.. బోనస్ లు.. ఇంక్రిమెంట్లు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సౌకర్యాలు.. కంపెనీ మారితే చాలు శాలరీ హైక్ అయ్యేది. కనివిని ఎరుగని రేంజ్ లో కనక వర్షం కురిసేది. ఐటి ఇండస్ట్రీలో పనిచేసే ఎంప్లాయి ల గురించి పై ఉపోద్ఘాతం మాదిరిగానే చెప్పుకునేవారు.. అంతేకాదు ఐటీ పరిశ్రమలో పనిచేసే వారికి అమ్మాయిలను ఇవ్వడానికి చాలామంది పోటీపడేవారు. కోరినంత కట్నం.. తగినంత బంగారం.. కావలసినంత పొలాలు ఇచ్చేవారు. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది.ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడుతున్న పరిస్థితులు.. ఐటీ సేవలకు తగ్గిన గిరాకీ.. ఫలితంగా ఐటి పరిశ్రమ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోంది. పైగా కృత్రిమ మేధ అందుబాటులోకి రావడంతో చాలామంది ఉద్యోగాలు కోల్పోతున్నారు. గడచిన మూడు సంవత్సరాలుగా ఐటీ పరిశ్రమలో తొలగింపులు తప్ప కొత్త నియామకాలు లేవు. ప్రాంగణ నియామకాలు లేకపోవడంతో చాలామంది నిరుద్యోగులుగా మిగులుతున్నారు. ఒకవేళ నియామకాల ప్రక్రియ జరిగినప్పటికీ ఉద్యోగాలు తక్కువ స్థాయిలో ఉంటున్నాయి. ఇక కోర్ ఇంజనీరింగ్ కు డిమాండ్ తగ్గడంతో చాలామంది సాఫ్ట్వేర్ వైపుకు వస్తున్నారు. దీంతో కోర్సులు చదివేవారు పెరిగిపోతున్నారు. ఉద్యోగాలు వారికి తగ్గట్టుగా లేకపోవడంతో నిరుద్యోగం పెరిగిపోతుంది. ఉద్యోగాల కల్పనలో అంతరం వల్ల యువతలో నిరాశ కనిపిస్తోంది.మూడు సంవత్సరాలుగా ఐటీ ఇండస్ట్రీ తిరోగమనాన్ని ఎదుర్కొంటున్నది. ఇదే అదునుగా కంపెనీలు కూడా అడ్డగోలుగా ఉద్యోగాలలో కోతలు విధిస్తున్నాయి. దీంతో చాలామంది ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇక మన దేశంలో పేరు పొందిన ఐటీ కంపెనీలు ఉద్యోగాల కోత విధిస్తున్నాయి. తాజాగా టిసిఎస్ కంపెనీ కూడా ఉద్యోగాలలో దారుణమైన కోత విధించింది ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలు తీర్చలేని ఉద్యోగులను మొహమాటం లేకుండా బయటికి పంపించేస్తోంది. సంస్థతో దీర్ఘకాలం అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం రెండు సంవత్సరాల పాటు వేతనాన్ని పరిహారంగా ఇస్తోంది. ఈ ఏడాది జూలై నెలలో దాదాపు 12,000 మందికి ఉద్వాసన పలికింది టీసీఎస్. ఇందులో భాగంగానే వారికి 3 నెలల పాటు నోటీస్ పీరియడ్ ఇస్తోంది. ఆ మూడు నెలలకు కంపెనీ ఉద్యోగులకు వేతనం చెల్లిస్తోంది. దీనికి తోడు అదనంగా ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు పరిహారం ప్యాకేజీ కింద వేతనం చెల్లిస్తోంది. ఎనిమిది నెలలకు మించి బెంచ్ పై ఉండే వారికి సింప్లర్ ప్యాకేజీ అమలు చేస్తోంది. వారికి నోటీస్ పీరియడ్లో ఉన్న వేతనాలు మాత్రమే చెల్లిస్తోంది.సంస్థతో 10 నుంచి 15 సంవత్సరాల అనుబంధం ఉన్న వారు తాజా లే ఆఫ్ లో ఉద్యోగం కోల్పోతే.. వారికి ఏడాదిన్నర పాటు వేతనాన్ని చెల్లిస్తోంది. 15 సంవత్సరాలకు మించి సంస్థతో అనుబంధం ఉన్నవారికి గరిష్టంగా రెండు సంవత్సరాలు పాటు వేదనంగా చెల్లిస్తోంది. అవుట్ ప్లేస్మెంట్ సేవలను కూడా అందిస్తోంది. ఒకవేళ మానసిక ఆరోగ్యం బాగోలేకపోయిన వారికి టిసిఎస్ కేర్ ప్రోగ్రాం కింద చికిత్స లేదా తెరపి అందిస్తోంది. ఒకవేళ రిటర్మెంట్ కు దగ్గర పడిన వారికి ముందస్తు పదవి విరమణ కూ అవకాశం కల్పిస్తోంది టిసిఎస్. వీరికి వారి అనుభవాన్ని బట్టి ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు వేతనాన్ని పరిహారం ప్యాకేజీ కింద చెల్లిస్తోంది. అంతేకాదు బీమా సౌకర్యాన్ని కూడా కల్పిస్తోంది.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో పనిచేసే ఉద్యోగులకు కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి 12,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించడం పరిశ్రమను షాక్ కు గురి చేసింది. అమెరికా టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా ఈ ఏడాది ఇప్పటివరకు 15,000 మంది ఉద్యోగులను తొలగించడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ మరింత ఆందోళన కలిగించే విషయం చెప్పింది. రాబోయే రోజుల్లో మరిన్ని లేఆఫ్స్ ఉంటాయని అంచనా వేస్తోంది. దీంతో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకున్నాయి.ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆటోమేషన్ కారణంగా టెక్ ఇండస్ట్రీలో భారీ మార్పులు వస్తున్నట్లు నాస్కామ్ తెలిపింది. బెంగళూరులో జరిగిన మీటింగ్ లో ప్రస్తుతం ఐటీ ఇండస్ట్రీలో పరిణామాలపై చర్చించింది. వర్క్ జరిగే విధానం పూర్తిగా మారిపోతోందని పేర్కొంది. సంప్రదాయ నైపుణ్యాల అవసరం చాలా తక్కువగా ఉంటుందని, కంపెనీలు తమ లక్ష్యాలకు అనుగుణంగా అడ్జస్ట్ అవుతున్నట్లు వివరించింది.ఐటీ ఇండస్ట్రీ ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి సరికొత్త టెక్నాలజీ వైపు వెళ్తోందని నాస్కామ్ ప్రెసిడెంట్ రమేష్ నంబియర్ పేర్కొన్నారు. ఈ మార్పు ద్వారా ఉద్యోగులను ఎక్కువగా నియమించుకోవడంపై జాబ్ గ్రోత్ ఆధారపడదని తెలిపారు. అయితే ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం పడకుండా ఉండేలా కంపెనీలకు సాయం చేసేందుకు నాస్కామ్ ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు.ఐటీ ఇండస్ట్రీలో రాబోయే రోజుల్లో డిమాండ్ పెరుగుతుందని, అయితే కొత్త నైపుణ్యాలు ఉన్నావారికే అవకాశాలు లభిస్తాయని నాస్కామ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ వెలమకన్ని తెలిపారు. ముఖ్యంగా ఏఐ నైపుణ్యాలు అవసరం అన్నారు. క్లయింట్లు ప్రతి సంవత్సరం 15 శాతం మెరుగైన ఉత్పాదక కోరుకుంటున్నారని, కంపెనీలు పాత టెక్నాలజీపై పని చేసే ఉద్యోగులను కోరుకోవని చెప్పారు. అయితే ఎంట్రీ లెవెల్ ఉద్యోగులకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. వారికి కొత్త సాంకేతికతపై శిక్షణ ఇస్తే ఉద్యోగాలు కోల్పోయే ముప్పు ఉండదన్నారు.లేఆఫ్స్ కారణంగా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో ఎక్కుగా మిడ్, హై లెవెల్ ఉద్యోగులే ఉంటున్నారు. ఎంట్రీ లెవెల్ ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం లేదు.

# ఓటు బ్యాంకును తేల్చనున్న స్థానిక ఎన్నికలు

హైదరాబాద్, అక్టోబరు 4, స్దానిక ఎన్నికల సమరానికి ప్రధాన పార్టీలు తెరవెనుక కసరత్తులు వేగవంతం చేశాయి. పదునైన వ్యూహాలతో స్థానిక ఎన్నికల బరిలో సత్తా చాటేందుకు సిద్దమయ్యాయి. అయితే ఈసారి ఎన్నికలు కాస్త వైవిధ్యంగా కనిపిస్తున్నాయి. బీసీలకు 42శాతం రిజర్వేషన్లతో ప్రజాక్షేత్రంలోకి అధికార కాంగ్రెస్ అడుగుపెడుతోంది. మీరెంతో.. మీకంత.. అంటూ బిసిలను ఐక్యం చేసి, గంపగుత్తగా ఓట్లు సాధించే ప్రయత్నాలు గట్టిగానే చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే అసెంబ్లీలో? బిసి రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం, తరువాత గవర్నర్ గ్రీన్ సిగ్నల్, అక్కడి నుండి రాష్ట్రపతి వద్ద వెయిటింగ్ వరకూ కాంగ్రెస్ పాచిక చేరింది. ఇప్పుడు బంతి రాష్ట్రపతి కోర్టులో ఉంది. ఇలా మా?దేం తప్పులేదు, మేము బిసిలకు చేయాల్సిందంతా చేస్తున్నాం, అడ్డుపడుతున్నది బిజేపినే అంటూ బిసిలకు బిజేపిని దూరం చేసే ప్రయత్నం చేస్తోందనేది పొలిటికల్ టాక్. అంతేకాదు బిసిలకు 42శాతం రిజర్వేషన్ల ఆధారంగా స్దానిక ఎన్నికల్లో సీట్లు కేటాయిస్తూ గెజిట్ కూడా విడుదల చేసింది. తెలంగాణ వ్యాప్తంగా 31 జిల్లాల్లో , 565 మండలాల్లో స్దానిక ఎన్నికలు జరగబోతున్నాయి. కొత్త రిజర్వేషన్ల కేటాయింపు తరువాత ఏ కులాలకు తాజాగా సీటు కేటాయింపులు ఎలా ఉన్నాయంటే..ప్రధానంగా జెడ్పీ చైర్ పర్సన్ తాజా లెక్కలు పరిశీలిస్తే బీసీలకు 41.93శాతం , ఎస్సీలకు 19.35, ఎస్టీలకు 12.90 , ఓసీలకు 25.80 శాతం సీట్లు కాటాయించింది. జిల్లాల వారీగా రిజర్వేషన్లు చూస్తే ఖమ్మ జిల్లా జడ్పీ చైర్మెన్ ఎస్టీ అభ్యర్దికి, ములుగు జడ్జీ చైర్మెన్ ఎస్టీ మహిళకు కేటాయించారు. నల్గొండ జడ్పీ చైర్ పర్సన్ ఎస్టీ మహిళకు, వరంగల్ ఎస్టీ, హన్మకొండ , జనగామ జడ్పీలు ఎస్సీ మహిళకు కేటాయించారు. జోగులాంబ గద్వాల్ , రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి జిల్లాల జెడ్పీ చైర్ పర్సన్ పదవులు ఎస్సీ మహిళ, సంగారెడ్డి ఎస్సీ కోటా, జయశకంకర్ భూపాలపల్లి, కరీంనగర్ , కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలు బిసి అభ్యర్దులకు కేటాయించారు.నిర్మల్ , నిజామాబాద్ , సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్ జడ్జీలు బీసిలకు కేటాయించారు.మహబూబ్ నగర్ , మంచిర్యాల , నాగర్ కర్నూల్ , వనపర్తి , యాదాద్రి భువనగిరి జడ్పీలు బీసీ మహిళ ఇచ్చారు. ఆదిలాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, నారాయణపేట జడ్పీలు ఓసీ మహిళ కేటాయించారు. భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, మహబూబాబాద్ , మెదక్ జడ్పీలు ఓసీ జనరల్ కు ఇచ్చారు. ఇలా స్దానిక ఎన్నికల్లో కీలకంగా మారిన జెడ్పీ చైర్ పర్సన్ స్దానాలో మీరెంతో , మీకంత అనే రూల్ ఫాలో అయ్యింది అధికార కాంగ్రెస్ ప్రభుత్వం.ఓటు బ్యాంకును తేల్చనున్న స్థానిక ఎన్నికలురాబోతున్న స్దానిక సంస్దల ఎన్నికలే తెలంగాణలో అన్ని పార్టీలకు ఆయువుపట్టులాంటివి. స్దానికంగా బలమైన కే?డర్ ను ఏర్పాటు చేసుకోవడంతోపాటు , సర్పంచ్ లు, ఎంపీటీసిలు, జెడ్ పీటీసీలలో ఎక్కువ సీట్లు దక్కించుకోవడం ద్వారా ఓటు బ్యాంక్ ను మరింత బలో?పేతం చేసుకోవడానికి ఈ ఎన్నికలే సరైన అవకాశం. ఈ ఎన్నికల్లో గెలుపు లెక్కల ఆధారంగానే మరో మూడేళ్ల తరువాత అసెంబ్లీ, పార్లమెంట్ ఫలితాలు ఆధారపడి ఉంటాయి. స్దానిక ఎన్నికల్లో గెలిచిన అభ్యర్దులే ఆయా పార్టీలు అధికారం చేపట్టడంలో క్షేత్ర స్దాయిలో కీలకంగా వ్యవహరిస్తారు. స్దానిక సంస్దల ఎన్నికలే తెలంగాణలో రెండేళ్ల కాంగ్రెస్ పాలకు కొలమానంగా ఆ పార్టీ భావిస్తోంది. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే పరిష్కరిస్తుందనే నమ్మకం కల్పించామనే ధీమాతో ఉంది. గత పదేళ్లు అధికారంలో లేకపోవడంతో కాంగ్రెస్ కు క్యాడర్ దూరమైయయింది. కేవలం కాంగ్రెస్ విధేయులు మాత్రమే పార్టీలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో సాధ్యమైనంత ఎక్కవ మంది ప్రజాప్రనిధులు కాంగ్రెస్ నుండి గెలిస్తే వారితో వచ్చే క్యాడర్ పార్టీకి బలంగా మారుతుందని అంచానా వేస్తోంది.అందులోనూ 42శాతం బిసి రిజర్వేషన్ సానుకూలంగా ప్రభావం చూపుతుందని భావిస్తోంది రేవంత్ సర్కార్. ఎన్ని అడ్డంకులు వచ్చినా కాంగ్రెస్ చిత్తశుద్ది చూపించిందనే నమ్మకం జనాల్లోకి వెళ్లిందని, బీసీలంతా తమకే ఓటేస్తారనే బిసి మంత్రులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పించడం కూడా అనుకూల ఫలితాలు వస్తాయని భావిస్తోంది. రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నాలకు బోనస్ వంటి అంశాలపై కూడా చాలా ఆశలు పెట్టుకుంది. ఇవన్నీ స్దానిక ఓటర్లపై ప్రభావం చూపే అంశాలు. ఈ ఎన్నికల్లో సత్తా చాటి ప్రతిపక్షాలకు గట్టి బదులివ్వాలని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ.బీఆర్ఎస్ కూడా తామేం తక్కువ తినలేదంటూ స్దానిక పోరుకు సిద్దంగా ఉంది. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాల సాధిస్తే క్యాడర్ లో కొత్త జోష్ వస్తుందని నమ్ముతోంది.

కాంగ్రెస్ సర్కార్ పై వ్యతిరేకత వచ్చిందనేది నిరూపించే ఎన్నికలు ఇవేనని గులాబీ నేతలు భావిస్తున్నారు. గల్లీ ఎన్నికలైనా.. ఢిల్లీ ఎన్నికలైనా కేసీఆర్ మళ్లీ రావాలని కోరుకుంటున్నారనేది ఈ ఎన్నికల ఫలితాల ద్వారా నిరూపించాలని ఉవ్విళ్లూరుతున్నారు. బిజెపి కూడా క్షేత్రస్దాయిలో తమ బలాన్ని పరిక్షించుకోవడానికి, లోకల్ గా పార్టీకి చికిత్స చేయడానికి స్దానిక ఎన్నికలే సరైన వేదికగా భావిస్తోంది. పార్టీలో సమన్వయ లోపంతో మంచిఫలితాలు రావడంలేదని భావనలో ఉంది. ఆ లోపాలను స్దానికంగా సరిచేసుకోవాలని, ప్రత్యర్దులకు గట్టి సమాధానం ఇవ్వాలని భావిస్తోంది. 8 ఎంపీలు గెలిచిన మాకు 35శాతం ఓటు బ్యాక్ ఉంది. రూరల్ సైడ్ మా బలం పెరిగింది. స్దానిక పోరులో బిజేపి నంబర్ వన్ లో ఉంటుందని కమలం నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే తాజా?గా మారిన బీసీ లెక్కల ప్రకారం బీసీలు ఏ పార్టీవైపు ఉంటారనేదాన్నిబట్టే, ఆయా పార్టీల గెలుపు లెక్కలు ఆధారపడి ఉంటాయని రాజకీయనిపుణులు అంచనా వేస్తున్నారు.

# స్థానిక వ్యూహాల్లో కమలం నేత లు

హైదరాబాద్, అక్టోబరు 4, తెలంగాణలో స్దానిక సంస్దల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుండి ప్రధాన రాజకీయ పార్టీలు గెలుపు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. స్థానిక ఎన్నికలంటే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందనే టాక్ ఉన్నప్పటికీ, మేమెక్కడా తగ్గేదే లేదంటున్నాయి బిజెపి ,బీఆర్ ఎస్ పార్టీలు. ముఖ్యంగా బిజేపి ఈసారి లోకల్ వార్ లో సత్తా చాటేందుకు సర్వశక్తులు ఒడ్డుతోంది. అర్బన్ ప్రాంతాల్లోనే పట్టుందనేది కేవలం రూమర్లు మాత్రమే , బిజేపి బలం గ్రామీణ ఓటర్లేనని నిరూపించేందుకు ఇప్పటికే క్యాడర్ ను సన్నద్ధం చేస్తోంది.తెలంగాణ బిజేపికి 8 మంది ఎమ్మెల్యేలు, మరో 8 మంది ఎంపీలు ఉన్నారు.ఎనిమిది మంది ఎమ్మెల్యేలలో ఏడుగురు గ్రేటర్ బయట గెలిచినవారే. ఎనిమిది ఎంపీల విషయానికి వస్తే , వీరు గెలిచిన పార్లమెంట్ నియోజకవర్గాలు ఎక్కువ గ్రామీణ ప్రాంతాలున్న నియోజకవర్గాలే. ఇది చాలదా మా గెలుపు ఏ స్దాయిలో ఉంటుందో చూపించడానికి అంటోంది కమలం పార్టీ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ స్దానిక సంస్దల ఎన్నికల్లో పోటీ చేస్తాం. గ్రామస్దాయి సర్పంచ్ నుండి జిల్లా స్దాయి జెడ్ పీటిసీ వరకూ బిజెపి అభ్యర్దులను పోటీకి దించడంతోపాటు, కాంగ్రెస్ ,బిఆర్ ఎస్ ను అధిగమించి , నెంబర్ వన్ స్దానాలు మేమే సాధిస్తామంటున్నారు ఆ పార్టీ కీలకనేతలు.బిజేపికి గ్రామీణ ప్రాంతాల్లో బలమైన క్యాడర్ ఇప్పటి వరకూ లేదు. క్షేత్రస్దాయిలో బలమైన నాయకులు లేరు. ప్రకటించిన స్దాయిలో అభ్యర్దులను ఈ స్దానిక సంస్దల ఎన్నికల్లో పోటీకి దింపాలన్నా, అంతలా సై అంటూ దూకే అభ్యర్దులు ఇప్పటి వరకూ లేరు. బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పగ్గాలు చేపట్టిన తరువాత , పార్టీలోకి వలసలు ఆహ్వానించినా, బిజేపి తలుపులు ఓపెన్ చేసి పెట్టినా, ఆశించిన స్దాయిలో పార్టీలోకి చేరికలు కనిపించలేదు. మరీ ముఖ్యంగా జిల్లా, గ్రామీణ స్దాయిలో బలమైన క్యాడర్ చేరిన దాఖలాలు లేవు.కానీ బిజేపి లెక్కలు మాత్రం మరోలా ఉన్నాయి. తెలంగాణలో గతంలో జరిగిన స్దానిక ఎన్నికల్లో బిజేపికి 8మంది ఎమ్మెల్యేలు, 8మంది ఎంపీలు లేరు. అందులోనూ పార్టీకి దగ్గరైన రూరల్ ఓటింగ్ ఈ స్దాయిలో లేదు. ఇదే ధీమా కమలం పార్టీలో కనిపిస్తోంది. స్దానిక ఎన్నికల్లో గతంతో కంటే మా బలం పెరిగింది, ఇప్పుడు నెంబర్ గేమ్ లో మేము గెలుస్తామంటోంది. తెలంగాణ రూరల్ ఏరియాలో 38శాతం ఓటు బ్యాంక్ మాదేనంటూ కమలం పార్టీ కాన్ఫిడెన్స్ తో ఉంది.ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ఇప్పటికే రెండు దశలుగా స్దానిక ఎన్నికల వ్యూహాలపై వర్క్ షాపులు నిర్వహించింది బీజేపి. అంతేకాదు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుందంటే అది కేంద్రం ఇచ్చే నిధులతోనే అనే విషయాలను బలంగా ఓటర్లకు చెప్పే ప్రయత్నం చేస్తోంది. ఈ సారి బిజేపికి అవకాశం ఇస్తే గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామనే అంజెడాతో ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్దమైయ్యింది. కేంద్రం ఇచ్చే నిధులను గ్రామాల అభివృద్ధికి వాడకుండా, రాష్ట్ర ప్రభుత్వాలు దారిమళ్లిస్తున్నాయని ఆరోపిస్తోంది. తాము అధికారంలోకి వస్తే గ్రామాలు, మండలాలు, జిల్లా స్దాయి వరకూ గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ది చేసి చూపిస్తామని, అవినీతికి తావులేని పాలన అందిస్తామని క్షేత్రస్దాయిలో వినత్న ప్రచారానికి శ్రీకారం చుట్టింది.అంతేకాదు , కాంగ్రెస్ , బిఆర్ ఎస్ లో సీటు దక్కని అభ్యర్దులను పార్టీలోకి ఆహ్వానించి , బరిలోకి దింపేందుకు వ్యూహత్మకంగా ముందుకు వెళుతోంది తెలంగాణ బిజేపి. ఇదిలా ఉంటే వచ్చే అంసెబ్లీ ఎన్నికల్లో బిజేపి నుండి ఎమ్మెల్యే సీటు ఆశించే? అభ్యర్దులను సైతం అవసరమైతే జెడ్పీటీసీ లుగా ఈ ఎన్నికల్లో పోటీలో నిలిపేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## అక్రమ మద్యంపై ఎక్సైజ్ శాఖ నిఘా

హైదరాబాద్, అక్టోబరు 4,తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది.సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 9 నుండి నామినేషన్లు స్వీకరిస్తారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. అక్రమ మద్యం రవాణాను అడ్డుకునేందుకు తెలంగాణ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అప్రమత్తమైంది. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం రాకుండా ప్రత్యేక నిఘా పెట్టింది. మద్యం దుకాణదారులకు నియమావళిపై అవగాహన కల్పిస్తూ, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగరా మోగింది. మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ రెడీ అయ్యింది. ఈ నెల అనగా అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని ఎన్నికల సంఘం తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నగదు, మద్యం రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు, అబ్కారీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఎక్కడికక్కడ ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అబ్కారీ శాఖ కీలక ప్రకటన చేసింది..తెలంగాణలో సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో అబ్కారీ శాఖ అలర్ట్ అయ్యింది. రాష్ట్రంలో అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికలు రచిస్తున్నారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల నుండి తెలంగాణలో అక్రమంగా మద్యం ప్రవేశించకుండా చూడటం కోసం సరిహద్దుల్లో ఉన్న అన్ని తపాలా, పోలీస్, ఎక్సైజ్ స్టేషన్లను అలర్ట్ చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 34 ఎక్సైజ్ జిల్లాల పరిధిలోని.. 139 పోలీస్ స్టేషన్లలో గుడుంబా తయారీ, అమ్మకం, సరఫరా మీద ప్రత్యేక నిఘా పెట్టారు. దీంతో పాటుగా ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ కు నల్లబెల్లం మద్యం, ఇతర అక్రమ మద్యం రాకుండా తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి అక్రమ మద్యం రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నారుఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో.. అబ్కారీ శాఖ అధికారులు.. మద్యం దుకాణదారులను అలర్ట్ చేస్తున్నారు. అక్రమ మద్యం అమ్మకం వల్ల తలెత్తే సమస్యలు, ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పిస్తున్నారు. నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం మాత్రమే దుకాణాలను తాత్కాలికంగా మూసి వేస్తామని హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తెలంగాణలోని మొత్తం 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎలక్షన్ జరగనుంది. అక్టోబర్ 9న నామినేషన్ల ప్రక్రియతో మొదలయ్యే ఎన్నికల సమరం.. నవంబర్ 11వ తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు ప్రక్రియతో ముగియనుంది. సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి.

## భూ భారతితో సీలింగ్ భూముల సమస్యకు పరిష్కారం

నల్గొండ, అక్టోబరు 4, సూర్యాపేట జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల రైతులు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న భూ సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభించబోతుంది. వారు ఎదుర్కొంటున్న సీలింగ్ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ధరణి పోర్టల్ వల్ల వచ్చిన చిక్కులు తొలగిపోనున్నాయి. దాదాపు 3 వేల ఎకరాల భూమి రైతుల చేతుల్లోకి రానుంది. ధరణి పోర్టల్ వల్ల తలెత్తిన సమస్యకు భూభారతి చట్టంతో పరిష్కారం లభించడమే కాక.. రైతులకు పట్టాలు వచ్చేందుకు మార్గం సుగమం అయ్యింది.ధరణి పోర్టల్ వచ్చాక సూర్యాపేట జిల్లా, నూతనకల్, మద్దిరాల మండలాల్లోని పలు సర్వే నంబర్లలో ఉన్న 1800 ఎకరాల భూములతో పాటుగా మరో 1200 ఎకరాల భూములను సైతం ధరణి పోర్టల్లో సీలింగ్ కింద నమోదు చేశారు. దీంతో రెండు మండలాల్లోని 9 గ్రామాల్లో ఈ భూములు సాగు చేసుకుంటున్న రైతులు.. చాలా సంవత్సరాల నుంచి రైతు బంధు, క్రాప్ లోన్లు అందక ఇబ్బంది పడ్డారు. వీటిల్లో 1,842 ఎకరాల భూమి కేవలం ముగ్గురి పేరు మీదే ఉంది.నిజాం కాలంలో ఎర్రబాడు దొరగా పేరు పొందిన జెన్నారెడ్డి ప్రతాపరెడ్డికి.. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో లక్షన్నర ఎకరాల భూమి ఉండేది. అయితే తెలంగాణ సాయుధ పోరాట సమయంలో జెన్నారెడ్డికి చెందిన వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచారు. అలానే 1972లో భూసంస్కరణలు అమల్లోకి రావడంతో.. చట్ట ప్రకారం ఆ కుటుంబం వద్ద ఉండాల్సిన భూములు మాత్రమే ఉన్నాయి. మిగిలిన భూములన్ని రైతులకు పంచారు.అయితే అప్పటి రెవెన్యూ రికార్డుల్లో.. పట్టాదారు కాలమ్లో ప్రతాపరెడ్డి భార్య, కొడుకుల పేర్లు రాగా.. కాస్తుదారు కాలమ్లో మాత్రం ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతుల పేర్లు వచ్చాయి. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల ఈ రైతులు సాగు చేసుకుంటున్న భూములు సీలింగ్ కిందకు పోయాయి. కారణం.. ధరణి పోర్టల్లో కాస్తుదారుల పేర్లు తొలగించారు.కేవలం ఈ భూములకు పట్టాదారులుగా ప్రతాపరెడ్డి కొడుకులు శ్యాంసుందర్రెడ్డి, సుధీర్రెడ్డి, ఆయన భార్య సుభద్రమ్మ పేర్లు వచ్చాయి. ఇక వీరిలో కూడా ఒక్క శ్యాంసుందర్రెడ్డి పేరు మీదనే 1,533 ఎకరాల భూమి నమోదు అయ్యింది. సుధీర్రెడ్డి పేరు మీద 174 ఎకరాలు, సుభద్రమ్మ పేరు మీద135 ఎకరాల భూమి రికార్డుల్లోకి ఎక్కింది.అయితే గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి పోర్టల్లో ఎంజాయ్మెంట్ కాలం ఎత్తి వేశారు. కేవలం పట్టాదారు కాలం మాత్రమే ఉండటంతో.. ఈ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పాస్ పుస్తకాలు లభించ లేదు. దీంతో వారు అన్ని ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారు. తమ సమస్యను పరిష్కరించి పాస్ బుక్కులు ఇవ్వాలంటూ అధికారుల చుట్టూ తిరిగినా లాభం లేకుండా పోయింది.అయితే వీరి సమస్యకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి ద్వారా పరిష్కారం లభించింది. భూభారతిలో ఎంజాయ్మెంట్ కాలమ్ను పునరుద్ధరించారు.

# 420 కోట్లు తాగేశారు

హైదరాబాద్, అక్టోబరు 4, తెలంగాణలో బతుకమ్మ, దసరా పెద్ద పండుగలు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ ఆడిన తర్వాత ఒకరోజు గ్యాప్ తో దసరా వస్తుంది. కొన్ని సందర్భాల్లో రెండు రోజుల గ్యాప్ వస్తుంది. అరుదైన సందర్భాల్లో సద్దుల బతుకమ్మ తర్వాత మరుసటి రోజు దసరా నిర్వహిస్తుంటారు. దసరా అనేది తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగ. ఈ పండుగకు అందరి ఇళ్లల్లో సందడి వాతావరణం ఉంటుంది. పిల్లాపాపలతో కళకళలాడుతూ ఉంటుంది.దసరా రోజు విందు వినోదాలు విపరీతంగా జరుగుతూ ఉంటాయి. ప్రతి ఇంట్లోనూ మాంసాహారం ఉంటుంది. మాంసాహారం తో పాటు మద్యం.. ఇతర శీతల పానీయాలను కూడా తీసుకుంటారు.. సాధారణంగా తెలంగాణ పల్లెల్లో దసరా నాడు మద్యం విక్రయాలు అధికంగా ఉంటాయి. అయితే ఈసారి మద్యం అమ్మకాలు భారీగా జరిగినట్టు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. దసరా అక్టోబర్ 2 న రావడంతో.. ఆరోజు మద్యం దుకాణాలను మూసివేశారు. దీంతో అక్టోబర్ 1న భారీగానే మద్యం విక్రయాలు జరిగాయి. సెప్టెంబర్ 30న కూడా భారీగానే అమ్మకాలు చోటుచేసుకున్నాయి. సెప్టెంబర్ 30న దాదాపు 333 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. అక్టోబర్ 1న 86 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. మొత్తంగా 419 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయని అధికారులు అంటున్నారు.

# ఒకే కాలనీకి ఐదు పేర్లు...

మెదక్, అక్టోబరు 4,సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని ఒక చిన్న కాలనీ కులాల కుమ్ములాటలతో వార్తల్లో నిలిచింది. మొదట వినాయక నగర్‌గా ఐక్యంగా ఉన్న కాలనీ, ఆ తర్వాత కులాల ఆధిపత్యంతో విడిపోయింది. కేవలం 25 ఇళ్లు ఉన్న ఆ కాలనీ ఇప్పుడు రెడ్డి, ఆర్యవైశ్య, యాదవ, ముదిరాజ్, విశ్వకర్మ ఎన్‌క్లేవ్‌లుగా పలు పేర్లతో దర్శనమిస్తోంది. ఈ కుల పిచ్చి ఎక్కడికి పోతుందో అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలో ఉన్న ముత్రాజ్‌పల్లి రోడ్డు పక్కన ఉన్న కాలనీ వింత ఘటనతో వార్తల్లో నిలిచింది. కేవలం 25 ఇళు ఉన్న ఒక చిన్న కాలనీ ఆరు పేర్లతో దర్శనమిస్తోంది. కాలనీ ఏర్పడిన కొత్తలో అందరూ కలిసికట్టుగా 'వినాయక నగర్' అని పేరు పెట్టుకున్నారు. మొదట అందరిలో ఐకమత్యం వెల్లివిరిసింది. కానీ.. కాలం గడిచేకొద్దీ లోపల దాగి ఉన్న కుల పిచ్చి మెల్లమెల్లగా బయటపడింది. ఆ కాలనీలో 70 శాతం మంది ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో ఆ అహంకారంతో వారు కాలనీ ప్రవేశ ద్వారం వద్ద తమ కులం పేరుతో ఒక బోర్డు పెట్టారు.దీంతో మిగిలిన 30 శాతం కుటుంబాలకు చెందినవారు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఏంటండీ ఇది.. మేము కూడా ఇక్కడే ఉంటున్నాం కదా? మాకు కూడా ఇళ్లు ఉన్నాయి. మీరు మీ కులం పేరుతో మాత్రమే బోర్డు పెడితే ఎలా..? మాకు కులం పేరు ఉంది కదా..?' అంటూ నిలదీశారు. అయితే.. మెజారిటీ కుటుంబాలు తమ పంతం వదలలేదు. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ఐక్యమత్యం మాయమైంది.ఇక ఆ తర్వాత ఎవరికి వారుగా కులాల పేర్లతో బోర్డులు పెట్టడం మొదలుపెట్టారు. ఒక పక్క 'వినాయక నగర్' అని పాత బోర్డు ఉండగానే.. దాని పక్కనే కొత్త బోర్డులు వెలిశాయి. రెడ్డి ఎన్‌క్లేవ్, ఆర్యవైశ్య ఎన్‌క్లేవ్, యాదవ్స్ ఎన్‌క్లేవ్, ముదిరాజ్ ఎన్‌క్లేవ్, విశ్వకర్మ ఎన్‌క్లేవ్ ఇలా ఐదు కులాల పేర్లతో ఐదు కొత్త బోర్డులు పెట్టారు. కేవలం 25 ఇళ్లు ఉన్న కాలనీకి ఇప్పుడు ఐదు పేర్లు. ఈ ఘటన గజ్వేల్‌లో ఒక వింత అయిపోయింది. 'ఈ కాలనీకి వెళ్లాలంటే ఏ అడ్రస్ చెప్పాలి?' అని చర్చించుకుంటున్నారు. మీ కులాన్ని బట్టి ఏదో ఒక వైపునకు వెళ్లండి అని సమాధానం వస్తున్నట్లు స్థానికులు వ్యంగ్యంగా చెబుతున్నారు.ఈ సంఘటనను చూసిన కొందరు 'ఈ కుల పిచ్చి ఫీక్స్‌లో ఉంది. ఎక్కడ చూసినా, ఏ పనిలో చూసినా కులాల ప్రస్తావన వస్తోంది. ఇళ్ల పేర్లను కూడా వదలడం లేదు' అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చిన్న కాలనీలో జరిగిన ఈ సంఘటన కులాల మధ్య ఉన్న విభేదాలను, కులగజ్జి ఎంత లోతుగా పాతుకుపోయిందో మరోసారి నిరూపించింది

# రేవంత్ పై ప్రశాంత్ కిషోర్ అక్కసు ఎందుకు

హైదరాబాద్, అక్టోబరు 4, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తే ఒక అర్థం ఉంది. కేటీఆర్ విమర్శలు చేస్తే దానికో పరమార్థం ఉంది. హరీష్ రావు ఆరోపణలు చేస్తే దాని వెనుక ఒక కారణం ఉంది. కానీ రేవంత్ మీద ప్రశాంత్ కిషోర్ ఆరోపణలు చేయడం.. తీవ్రస్థాయిలో మండిపడడం.. అన్నిటికంటే మించి ఓడిస్తానని శపదాలు చేయడం నిజంగా తెలంగాణ, బీహార్ రాజకీయాలలో సంచలనం సృష్టిస్తున్నాయి.బీహార్ లో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రశాంత్ కిషోర్ జన్ సూరజ్ అనే పార్టీని ఏర్పాటు చేశారు. ఆ పార్టీ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ తనకు మాత్రమే సాధ్యమైన రాజకీయ వ్యూహాలను అమలు చేస్తున్నారు. యూట్యూబ్ ఛానల్స్ కు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. దీనికి తోడు జాతీయ న్యూస్ చానల్స్ లో ముఖాముఖిలలో పాల్గొంటున్నారు. తాజాగా ఓ జాతీయ న్యూస్ ఛానల్ నిర్వహించిన ముఖాముఖిలో ప్రశాంత్ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై ఆయన మాట్లాడారు.బీహార్ రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికల్లో జన్ సూరజ్ పార్టీ పోటీ చేస్తోంది. మేము ఈ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించబోతున్నాం. అధికార పార్టీ మీద.. ప్రతిపక్ష పార్టీ మీద బీహార్ ప్రజలు తీవ్ర అగ్రహంతో ఉన్నారు. అటువంటి వారికి మా పార్టీ ఒక ప్రత్యామ్నాయంగా ఉంది. కచ్చితంగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం. బీహార్ రాష్ట్రంపై ఉన్న వలస అనే ముద్రను చెరిపి వేస్తాం. మా వంతు అభివృద్ధిని చేసి చూపిస్తామని'' ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు..ఇంటర్వ్యూ మధ్యలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ ప్రస్తావన వచ్చినప్పుడు ప్రశాంత్ కిషోర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు." బీహార్ ప్రజలను రేవంత్ కించపరిచి మాట్లాడారు. తెలంగాణ డిఎన్ఏ, బీహార్ రాష్ట్ర డిఎన్ఏ గురించి చాలా దారుణమైన వ్యాఖ్యలు చేశారు. అటువంటి వ్యక్తిని కచ్చితంగా ఓడించాలి. ఆయనను ఓడించడానికి నేను కచ్చితంగా తెలంగాణ వెళ్తాను. ఈ విషయంలో రాహుల్ గాంధీ అడ్డుపడినా ఒప్పుకోను. చివరికి నరేంద్ర మోడీ చెప్పినప్పటికీ వెనుకాడను. బీహార్ ప్రజల అస్తిత్వాన్ని దెబ్బ కొట్టే విధంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి పై ఖచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటానని" ప్రశాంత్ కిషోర్ పేర్కొన్నారు. ప్రశాంత్ కిషోర్ మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియోలను గులాబీ అనుకూల సోషల్ మీడియా గ్రూపులు విపరీతంగా సర్కులేట్ చేస్తున్నాయి. గతంలో ప్రశాంత్ కిషోర్ గులాబీ పార్టీకి పనిచేశారు. ఆ సమయంలో ఆయన ఇచ్చిన సలహాలను గులాబీ పార్టీ పట్టించుకోలేదు

## నేడు అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబరు 5వ తేదిన ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో విద్యాలయాలలో వేడుకగా నిర్వహిస్తారు. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని 1994వ సంవత్సరం నుండి అక్టోబరు 5వ తేదిన జరుపుకుంటున్నారు.అంతర్జాతీయ విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ (యునెస్కో) 1966 సెప్టెంబర్ 21 నుండి 15 రోజుల పాటు పారిస్‌లో ఉపాధ్యాయుల పరిస్థితిపై ప్రత్యేకంగా అంతర్జాతీయ సదస్సు నిర్వహించింది. అనేక దేశాలు, ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కార్మిక సంస్థ, వివిధ ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్న ఆ సదస్సు ఉపాధ్యాయుల హోదా పెంచడానికి వారి హక్కులు, బాధ్యతలకు సంబంధించి కొన్ని నిర్దిష్ట సిఫారసులతో సమగ్రమైన పత్రాన్ని ఆమోదించింది. 'స్టేటస్ ఆఫ్ ది టీచర్స్' పత్రాన్ని ఆమోదించిన అక్టోబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించి, సదరు సిఫార్సుల అమలును ప్రతియేటా సమీక్షించాలని నిర్ణయించింది.ఈ రోజున ఒక విద్యా సంస్థలో పనిచేసే ఉపాధ్యాయులు లేక పలు విద్యాసంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులు ఒకచోట సమావేశమై తమ భవిష్యత్ తరాలకు కావలసిన ఏర్పరుచుకోవాల్సిన పలు అంశాలపై చర్చిస్తారు. ఇందుకోసం తమ అందరి మద్దతుతో హామీలను పొందెందుకు సన్నద్ధమవుతారు. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవమునే కొన్ని దేశాలలో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

# అక్రమ బర్మావాసులను పంపించాలి

రంగారెడ్డి,అక్టోబరు 4, బాలాపూర్ ప్రాంతంలో బర్మావాసులు నివసిస్తున్నారు. రిఫ్యూజీ అంటే వేరే దేశం నుండి వలస వచ్చి భారత దేశం లో జన జీవనం కొనసాగించటం. వారికి భారత దేశ ఆధార్ కార్డ్ , ఓటరు కార్డ్ లు వుండకుడదు. వాటిని వారు అక్రమంగా పొందితే భారత దేశ సంస్కృతి ప్రకారం నేరస్తులు అవుతారు. వారికి కోవా సంస్థ అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నది. వారు భారత దేశం లోని బాలాపూర్ ప్రాంతంలో దాదాపు నాలుగు వేల నుండి ఆరు వేల వరకు ఉంటున్నట్లు సమాచారం. వారు పని చేసుకొని లేదా కూరగాయలు అమ్ముకొని తమ జీవనం కోన సాగించాలి. వారు ఇక్కడ ఎలాంటి ఆస్తులు కొనటం గానీ అమ్మటం కానీ కొనసాగించరాదు. దీనికి విరుద్ధంగా కొందరు బర్మా దేశం నుండి అక్రమంగా వలస వచ్చి కలకత్తా నుండి హైదరాబాద్ చేరుకొని ద్విచక్ర వాహనం చెల్లుబాటు అయిన వాటిని కొనుగోలు చేసి వాటిని కచ్ర రిక్షా మార్చి రాత్రిళ్ళు తిరుగుతూ వస్తున్నారు. ఈ మధ్య కాలం లో కొన్ని ద్వి చక్ర వాహనాలు మాయం అవ్వటం జరిగింది కానీ అధికారులు బర్మా వాసుల పై దృష్టి సారించడం లేదు .వారు ఇదే అదను చూసుకొని అక్రమాలకు పాల్పడుతూ ఉన్నట్లు సమాచారం. వారు ఉన్న ప్రదేశంలో ఎవ్వరు పోలేరు అలాంటి పరిస్తులు ఉన్నాయి అలాగే వీరిలో ఐఎస్ఐ ఏజెంట్లు ఉండటం కూడా జరిగింది. నిందితులను అరెస్ట్ కూడా చేయటం జరిగింది . కొందరు ఆధార్చ, ఓటర్ కార్డు పొందటం తో వారి పై కేసులు నమోదు చేసి వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కుంటరలించారు. ఈ మధ్య కాలం లో మహేశ్వరం ఎమ్మెల్యే గా పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి అందేలా శ్రీరాములు ఆఫీస్ పరిసర ప్రాంతంలో ఇద్దరు బైక్ కం రిక్షా లు వేసుకొని అనుమానాస్పదంగా తచ్చాడుతూ ఉండటంతో స్థానికులు పట్టుకొని మీర్పేట పోలీసులకు అప్పగించారు. ఆయన స్వయంగా బాలాపూర్ రోహిన్యా కాలనీ చేరుకొని ధర్నా చేశారు. వారిని ఇక్కడి నుండి వెళ్లగొట్టాలి లేకుంటే చాలా క్లిష్ట పరిణామాలు జరుగుతాయి అని అన్నారు ఇప్పటి అయిన అధికారులు వారు వాడే వాహనాలను సీజ్ చేసి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలిని శ్రీరాములు డిమాండ్ చేసారు.

# కష్టపడి చదివితే విజయం సాధించవచ్చు.

## గ్రూప్ వన్ లో డిఎస్పీ ఉద్యోగం సాధించిన లతీఫా ఆశ.

,గోదావరిఖని : కష్టపడి చదువుతే విజయం వరిస్తుందని గ్రూప్ వన్ లో డీఎస్పీ ఉద్యోగం సాధించిన లతీఫా ఆశ అన్నారు. విజయదశమి నాడు మార్కండేయ కాలనీలోని బస్తీ వాసులు గ్రూప్ వన్ లో డిఎస్పీగా ఉద్యోగం సాధించిన లతీఫా ఆశాను శాలువాతో పూల ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లతీఫా ఆశా మాట్లాడుతూ నేటి యువత కష్టపడి చదివితే విజయం సాధించవచ్చు అని తమ లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యం కోసం విజయం సాధించే వరకు పోరాటం చేయాలని అన్నారు. నేటి యువత సామాజిక మాధ్యమాలను మంచి వాటిపై దృష్టి సాధించాలని, ఓడిపోయామని బాధపడకుండా గెలుపు కొరకు నిరంతరము పోటీపడినప్పుడే విజయము చేకూరుతుందని . అలాగే లతీఫా ఆశ తండ్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి దాదాసాలం మాట్లాడుతూ నా కూతురు గ్రూప్ వన్ లో డిఎస్పీగా ఉద్యోగం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని చిన్న వయసులోనే ఉద్యోగం సాధించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ కాలనీ బస్తీ వాసులు చెరుకుపల్లి రాజిరెడ్డి గీతారెడ్డి, బండారి నరేందర్ మాధవి, బొల్లవేణి మల్లయ్య కేతమ్మ, ఆడెపు రవి సంధ్య,వడ్లూరి శశి కుమార్ సరిత, ఆకుల సంజీవ్ మానస, రాములు మాధవి, రవి షబానా, జెట్టి రాము లక్ష్మి, కోటగిరి శ్రీకాంత్ సరిత, సదయ్యా రజిత, గోపి స్వప్న, రాంబాబు అన్నపూర్ణ, మల్లేష్ యాదవ్ విజయ, మల్లేష్ అంజలి, కోటేశ్వర్, వైద్య శ్రీనివాస్, సుధాకర్, మార్కండేయ కాలనీ యువకులు బండారి రేవంత్, జెట్టి శ్రీ వర్షిత్, కోటగిరి శ్రీమాన్, సాయి ప్రణవ్, బండారి నర్మద, తదితరులు పాల్గొన్నారు, అనంతరం గోవర్ధన్ పూజారి విజయ దశమి సందర్భంగా జమ్మి పూజ చేశారు.

# కాంగ్రెస్ పార్టీని నమ్మితే చీకటే తప్ప వెలుగులు ఉండవు

-అధికారం కోసం కాదు ప్రజల కోసమే పోరాటం చేస్తం

-బాకీపడ్డ హామీలపై ఇంటింటికి అవగాహన కల్పించాలే

-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ,కాంగ్రెస్‌ను నమ్మితే చీకటే తప్ప వెలుగులు ఉండవని, 78ఏండ్లలో 50ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికి ప్రజలను చీకట్లోనే ఉంచిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పుట్ట మధు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆనాడు అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి ఒక్కటి నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు చేయలేదని, ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీకార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను అప్రమత్తం, చైతన్యం చేస్తూ ఇచ్చిన హామీలు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగేందుకు రావాలని కాంగ్రెస్ నాయకులను నిలదీసేలా ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు. దేశంలో మంత్రిపురిగా చదువులు వేదాలకు నిలయంగా పేరుగాంచిన మంథని పేరును మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు మంటగలుపుతున్నాడని పేర్కొన్నారు.నిత్యం బీఆర్ఎస్ పార్టీపై తనలాంటి బీద బిడ్డపై విషం కక్కే మీడియా సంస్థలు సైతం 420హామీలకు రూపకల్పన చేసిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు నీతిని సమాజానికి చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. 22నెలల కాంగ్రెస్ పార్టీ పాలనలో అక్కా చెల్లెలకు ఒక్కొక్కరికి 55వేలు, వృద్ధులు వితంతులు,బీడి కార్మికులకు 44వేలు, దివ్యాంగులకు 44వేలు, ఆడబిడ్డలకు తులం బంగారం, చిన్నారులు కళాశాలకు వెళ్లే స్కూటీలు, ఫీజురియింబర్స్ మెంట్ కింద వివిధ సంస్థలకు 8వేల కోట్లు బాకీ ఉన్నట్లు ఆయన తెలిపారు. అలాగే రైతు భరోసా కింద ఒక్కో రైతుకు 76వేలు, రుణమాఫీ 80శాతం కూడ పూర్తి చేయకుండా అనేక మంది రైతులకు రెండు లక్షల చొప్పున బాకీ ఉందన్నారు. రైతు కూలీలకు 24వేలు, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి కింద 88వేలు, విద్యాభరోసా కార్డు ఇస్తమని చెప్పిన ప్రభుత్వం ఒక్కొక్కరికి 5లక్షలు, ఉచితబస్సుతో మోసపోయిన ఆటో అన్నలకు రెండేళ్లలో 24వేలు బాకీ ఉన్నట్లు వివరించారు. 200యూనీట్లు ఫ్రీ అని చెప్పినా ఎక్కడా అది అమలు కావడం లేదని, ఇల్లు లేని నిరుపేదకు ఇండ్లు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క ఇల్లుకట్టించలేదన్నారు. ఉద్యమకారులను మభ్యపెట్టిండ్లు 250చదరపు గజాల ఇంటి స్థలం 5లక్షలు ఇస్తమని మోసం చేశారని, రాజీవ్ యువకిరణాల పేరు నాలుగు సార్లు దరఖాస్తులు తీసుకుని దాని ఊసే ఎత్తడం లేదన్నారు. ఇలా హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్‌ను ఉపేక్షించుకుంటూ పోతే వాళ్ల మోసాలకు హద్దులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఒక్కటే కాదు ప్రజాస్వామ్యం తెలిసిన వాళ్లు ఓట్లు వస్తే నోట్ల సంచులు, పథకాలను చూపి వాటిని అమలు చేయకుండా మోసం చేసే వాళ్ల గురించి సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. . దేశం నుంచి మొదలై రాష్ట్రం గ్రామం వరకు కాంగ్రెస్ అనాదిగా మోసం చేస్తూనే వస్తుందన్నారు.ఈసారి ఎమ్మెల్యే కుటుంబం మంథని నియోజకవర్గాన్నే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని మోసం చేసిందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. మంథని పేరును మంట గలుపుతున్న మంథని ఎమ్మెల్యేకు ఎన్ని అవార్డులు, వరల్డ్ రికార్డులు ఇచ్చిన తక్కువేనని, ఇంత జరుగుతున్నా మంథని ఎమ్మెల్యే చీమకుట్టినట్లు కూడా కావడం లేదమన్నారు. 22నెలల కాలంలో ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బాకీ పడిందని, ఆ విషయాన్ని గడపగడపకు తీసుకెళ్లాలని, మన పోరాటంతో కాంగ్రెస్ పార్టీలో చీకట్లో ఉన్న వాళ్లకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు. మనం అధికారం కోసం కాదు ప్రజల కోసమే పని చేస్తున్నామని, అధికారంలో ఉంటే ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడం అధికారంలో లేకపోతే ప్రతిపక్షంలో ఉంటూ ప్రభుత్వం మెడలు వచ్చి పనులు చేయించాల న్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఒక్కక్షణం కూడా అలసత్వం చేయకుండా కాంగ్రెస్ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలపై నియోజకవర్గ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని, నాయకులు జక్కు రాకేష్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శింకేసి రవీందర్,రాఘవ రెడ్డి,యెగోళపు శంకర్ గౌడ్,కిషన్ రెడ్డి, తాటికొండ శంకర్, జోడు శ్రీనివాస్, మార్క రాము, లింగంపల్లి శ్రీనివాస్ రావు, జువ్వాడి తిరుపతి, తగరం శంకర్ లాల్, కనవేన శ్రీనివాస్ యాదవ్, మిరియాల ప్రసాదరావు,పెగడ శ్రీనివాస్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బ్రేకులు ఫెయిలయి కార్లను ఢీకొన్న కంటైనర్

రంగారెడ్డిఅక్టోబరు 4, బ్రెక్ ఫెయిల్ కావడంతో పక్కనే ఉన్న రహదారి రేలింగ్ ను మరో రెండు కార్లను డికొట్టి పక్కనే ఉన్న కంపౌండ్ వాల్ లోకి కంటైనర్ దూసుకెళ్లింది. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని దిశ సంఘటనా స్థలంలో చోటు చేసుకుంది. ఘటనా స్థలంలో హోటల్స్ ఉండడంతో జనాల రాకపోకలు కొనసాగుతాయి. అయితే, కంటైనర్ ఆగిపోవడంలో పెను ప్రమాదం తప్పింది. గచ్చిబౌలి వెళ్ళేందు బస్సుల కొసం అక్కడే వేచిచూస్తున్న జనాలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. ప్రమాదానికి కారకుడైన కంటెనర్ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం సేవించి కంటెనర్ నడుపుతున్నాడా? లేదంటే బ్రెక్ ఫేల్యూర్ కావడంతో ప్రమాదం జరిగిందా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

# కన్నతల్లిని కడతేర్చిన కొడుకు

రంగారెడ్డిఅక్టోబరు 4, సుత్తెతో తలపై మోది కన్నతల్లీని కొడుకే హతమార్చిన ఘటన రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో జరిగింది. మద్యంమత్తులో శ్రీకాంత్(32) కన్న తల్లి ఐల్లమ్మను కడతేర్చాడు. సుత్తెతో తలపై మోది,పదునైనా సీకుతో మెడలో పొడిచి చంపాడు. రక్తపు మడుగులో పడిఉన్న మానుపాటి ఐల్లమ్మ (50)ను హాస్పటల్ కి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. మద్యానికి బానిసై తరుచు తల్లిని డబ్బులు ఇవ్వాలని వేదింపులు ఈ క్రమంలోనే తల్లిపై దాడి జరిపాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సబ్ కాంట్రాక్టర్ల నిరసన

తాండూరు అక్టోబరు 4, భూత్పూర్ టు మన్నెకెల్లి 61వ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా సబ్ కాంట్రాక్టర్లకు ప్రధాన కాంట్రాక్టర్ అయిన సాన్వాస్ రైల్ టెల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బిల్లులు చెల్లించడం లేదని లక్ష్మీ నారాయణపూర్ లోని జాతీయ రహదారి నిర్మాణం కార్యాలయం ముందు సబ్ కాంట్రాక్టర్లు నిరసనకు దిగారు. ప్రాజెక్ట్ మేనేజర్ ఎల్లారెడ్డిని నిలదీసారు. తమకు 6 నెలలుగా కిరాయి చెల్లించడం లేదని, ఆఫీస్ ముందు వాహనాలు పెట్టీ ధర్నా కి దిగారు

# వెడ్డింగ్ జ్యువెలరీ ప్రదర్శన.

బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణ హోటల్లో మూడు రోజుల పాటు జరుగనున్న ప్రతిష్టాత్మక జ్యువెలరీ వరల్డ్ ఎగ్జిబిషన్ జీఎస్ఈ హైదరాబాద్ గ్రామీణ అప్పిలేట్ జాయింట్ కమిషనర్ వై.శ్రీలీల ప్రారంభించారు. ఏఐసీసీ జాతీయ ప్రతినిధి మహ్మద్ రెహమాన్, మహ్మద్ ఖలీ ఖూర్ రెహమాన్, సోషలైట్ శైలజారెడ్డి, అషూగౌరీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశంలోని ప్రముఖ ఆభరణాల వ్యాపారులు, డిజైనర్లు, చేతివృత్తుల వారిని ఒకే వేదికపైకి తీసుకొచ్చి ఈ ప్రదర్శన ఏర్పాటుచేశారు. జైపూర్, సూరత్, ముంబయి, ఉత్తరప్రదేశ్, హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన ప్రఖ్యాత డిజైనర్లు ఈ ప్రదర్శనలో అరుదైన కళాత్మక ఆభరణాలు ప్రదర్శించారు. ఇక్కడి [illegible]

# ఆరోగ్యశ్రీ నిధులు వెంటనే విడుదల చేయాలి

హైదరాబాద్,ఆరోగ్యశ్రీని నేను 10 లక్షలకు పెంచాను అంటావు.. ఇవాళ ఆసుపత్రుల వాళ్ళు మేము ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయము బంద్ చేస్తాము అని చెప్తున్నారు . నీ పాలన ఎలా ఉంది అంటే.. కాలేజీలు బంద్ చేస్తామని ప్రైవేట్ కాలేజీలు, ఆసుపత్రులు బంద్ చేస్తామని ప్రైవేట్ ఆసుపత్రులు చెప్తున్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆరోగ్యశ్రీకి కేసీఆర్ ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నిధులు ఇచ్చి మంచి వైద్యం అందించాము.. కానీ నువ్వు వచ్చి రూ.1400 కోట్లు ఆరోగ్యశ్రీ కింద బకాయి పెట్టావు ఇప్పటికైనా ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేసి.. పేదలకు వైద్యం అందే లాగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేసీఆర్ హయాంలో మహేశ్వరం నియోజకవర్గంలో రూ.176 కోట్లతో మెడికల్ కాలేజీ, 500 పడకల ఆసుపత్రిని కట్టడానికి జీవో ఇచ్చాం. 27-09-2023 నాడు నేను, సబితక్క కలిసి వెళ్ళి ఆ మెడికల్ కాలేజీకి, 500 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన కూడా చేశాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మెడికల్ కాలేజీని, 500 పడకల ఆసుపత్రిని రద్దు చేసి ఎల్బీ నగర్ టిమ్స్ లో విలీనం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవరంలో రూ.182 కోట్లతో ఇంకో మెడికల్ కాలేజీని కట్టాలని కేసీఆర్ జీవో ఇస్తే, ఈ ప్రభుత్వం అది రద్దు చేసి అల్వాల్ టిమ్స్ లో కలిపారు మేడ్చల్ జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ లేకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని అన్నారు.

## పొన్నం ప్రభాకర్ మీద విరుచుకుపడ్డ అంజన్ కుమార్ యాదవ్

హైదరాబాద్,మంత్రి పొన్నం ప్రభాకర్ పై మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్ మండిపడ్డారు. పొన్నం ప్రభాకర్ కంటే నేను సీనియర్. జూబ్లీహిల్స్ టికెట్ హైకమాండ్ నిర్ణయిస్తుంది.. పొన్నం ప్రభాకర్ కాదు. కేసీఆర్ హైదరాబాద్లో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉండాలని మహమూద్ అలీకి ఎమ్మెల్సీ ఇచ్చి డిప్యూటీ సీఎంని, హోమ్ మినిస్టర్ని చేశాడు.. నాయిని నరసింహారెడ్డికి ఎమ్మెల్సీ ఇచ్చి హోమ్ మినిస్టర్ని చేశాడని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఒకే కుటుంబంలో ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ఎంతో మంది ఉన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయన భార్య పద్మావతి.. కోమటిరెడ్డి బ్రదర్స్. మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం, ఆయన అన్న మల్లు రవి ఎంపీ.. వివేక్ మంత్రి, ఆయన కొడుకు ఎంపీ, ఆయన అన్న ఎమ్మెల్యే. ఇలా కాంగ్రెస్ పార్టీలో చాలా మంది ఉన్నారు.. నా కొడుకు ఎంపీ అయితే, నాకు ఎమ్మెల్యే టికెట్ ఎందుకు ఇవ్వరని అంజన్ కుమార్ యాదవ్ ప్రశ్నించారు.

## హైదరాబాదు లో తొలి టెస్లా కారు

హైదరాబాద్,హైదరాబాద్లో తొలి టెస్లా కారు అడుగుపెట్టింది. కొంపల్లికి చెందిన డాక్టర్ ప్రవీణ్ కోడూరు దీన్ని ముంబైలోని టెస్లా షోరూమ్లో కొనుగోలు చేసి హైదరాబాద్కు తీసుకొచ్చారు. మన దేశంలో 5 టెస్లా కార్లు ఉండగా,6వ టెస్లా కారు ను కొంపల్లి కి చెందిన డాక్టర్ కొనుగోలు చేశారు . గత నెల 27న మద్యాహ్నం 3 గంట లకు ముంబైలో కారు డెలివరీ తీసుకున్నానని, అక్కడి నుంచి ఆ కారు నడుపు కొంటూ పుణెలో ఒకసారి, షోలాపూర్లో మరోమారు ఆగి చార్జింగ్ చేసుకున్నా మని తెలిపారు

## అరణి శ్రీనివాస్ కు తప్పని పాత వాసనలు

తిరుపతి, అక్టోబరు 4, తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆగ్రహంగా ఉన్నట్లు కనిపిస్తుంది. వైసీపీ నుంచి వచ్చి పార్టీలో చేరినా ఆరణి శ్రీనివాసులకు తిరుపతి నియోజకవర్గం టిక్కెట్ ఇచ్చారు. టీడీపీ బలంగా ఉన్నప్పటికీ, అక్కడ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తనకు కావాలని గట్టిగా కోరినప్పటికీ పవన్ కల్యాణ్ తిరుపతి నియోజకవర్గం సీటును పట్టుబట్టి జనసేన ఖాతాలో వేసుకున్నారు. పొత్తులో భాగంగా రాయలసీమలోని తిరుపతితో పాటు రైల్వే కోడూరు నియోజకవర్గాలను ఎంచుకున్నారు. చంద్రబాబు నాయుడు కూడా నాడు పొత్తులో భాగంగా తిరుపతి సీటును జనసేనకు కేటాయించారు. దీంతో కూటమి గాలిలో ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వైసీపీ నుంచి జనసేనలోకి గతంలో చిత్తూరు ఎమ్మెల్యేగా వైసీపీలో ఉన్న ఆయన పార్టీ మారి తిరుపతి జనసేన ఎమ్మెల్యే అయ్యారు. కానీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆరణి శ్రీనివాసులు పార్టీ క్యాడర్ ను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. టీడీపీ, జనసేన క్యాడర్ ను పక్కన పెట్టి కొందరు వైసీపీ నేతలకు టచ్ లో ఉన్నారంటూ ఆరో?పణలు పలు దఫాలు ఎదుర్కొన్నారు. జనసేన నాయకులే ఆరణి శ్రీనివాసులుపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. మరొకవైపు వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలకు కూడా ధీటుగా ఆరణి శ్రీనివాసులు స్పందించక పోవడం కూడా ఆరణిపై ఆగ్రహానికి కారణమయిందంటున్నారు. ఉదయం లేచిన దగ్గర నుంచి వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానంపై ఆరోపణలు, విమర్శలు చేస్తున్నప్పటికీ పాత పరిచయాలతో ఆరణి శ్రీనివాసులు స్పందించడం లేదన్న అనుమానం పార్టీ నాయకత్వంలో వక్తమవుతుంది.. ఇటీవల తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ క్లాస్ పీకారని తెలిసింది. ఇలాగైతే ఎలా.. కూటమిలోని మూడు పార్టీల కార్యకర్తలను కలుపుకుని పోవాలని పవన్ కల్యాణ్ చెప్పారట. పాత పరిచయాలుంటే వాటిని వదిలేయాలని, జనసేనలో కొనసాగాలనుకుంటే మారాలని ఆరణి శ్రీనివాసులుకు పవన్ కల్యాణ్ ఒకింత సీరియస్ గానే చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆరణి శ్రీనివాసులు ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి చేసే విమర్శలకు స్పందిస్తున్నారనితెలిసింది. మరొకవైపు తిరుపతి నియోజకవర్గంలోని జనసేన నేతల నుంచి కూడా పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు ఆరణి శ్రీనివాసులుపై పవన్ కల్యాణ్ ఒక కన్నేసి ఉంచినట్లు సమాచారం. దీంతో వచ్చే ఎన్నికల్లో ఆరణి శ్రీనివాసులుకు టిక్కెట్ దొరుకుతుందా? అన్న డౌట్ కూడా పార్టీ నేతలే వ్యక్తం చేస్తున్నారు.

## చీరతో పట్టేసే చేప పిల్లలకు భలే డిమాండ్!

కాకినాడ, అక్టోబరు 4,గోదావరి జిల్లాలో పులసకు ఉన్న క్రేజ్ ఎంటో అందరికీ తెలిసిన విషయమే.. కానీ ఇంచుమించు ఈ సీజన్‌లో అంతే క్రేజ్ ఉన్న గోదావరి వంటకం చీరమేను..చీరతో వేటాడే ఈ చేపపిల్లల టేస్ట్ గురించి మాంస ప్రియులు చాలా గొప్పగా చెబుతారు.. గోదావరిలో లభ్యమయ్యే ఈ చీరమేను రేటు కూడా అంతే స్థాయిలో కూడా ఉంటుంది.. ఎందుకంటే ఇది అరుదుగా దొరికే సీజనల్ చీరమేను కావడం దీనికి ప్రధాన కారణం కూడా.. పూర్వ కాలంలో శేరు, తవ్వ, సోల కింద కొలిచి అమ్మే ఈ చీరమేను ఇప్పుడు కిలోల లెక్కన అమ్మకాలు సాగిస్తున్నారు.. ఒక కిలో చీరమేను రూ.3000 నుంచి రూ.4000 వరకు విక్రయాలు జరుగుతుండగా పావుకిలో చొప్పున కూడా అమ్మకాలు చేస్తుంటారు స్థానికంగా ఉన్న మత్స్యకారులు.. తాజాగా చీరమేను సీజన్ కావడంతో పుదుచ్చేరీ యానం మార్కెట్‌లో చీరమేను ను కొనేందుకు ఎగబడుతున్నారు నాన్ విజిటేరియన్స్...గోదావరిలో సెప్టెంబరు, అక్టోబర్, నవంబర్ మాసాల్లో చీరమేను అరుదుగా దొరుకుతుంది కాబట్టే దీనికి ఇంత ధర పలుకుతుందంటుంటారు చీరమేను గురించి తెలిసిన వారు.. గోదావరి ప్రవాహం ఓ వైపు, గోదావరిపై వీచే శీతల చల్లగాలులు మరోవైపు ఈ ప్రభావానికి దొందు జాతికి చెందిన చేపపిల్లలు సమూహంగా నీటి ఉపరితలంపై నురగలా తేలుతూ కదులుతుంటాయి.. నీటి అలల తాకిడికి నురగ కూడా తోడవ్వడంతో ఈసమాహాన్ని గుర్తించడం మత్స్యకారులకు చాలా తేలిక అవుతుంది.ఈ సమూహం కదలికను ముగ్గురు కలిసి చీరతో అడ్డుకుని పట్టుకుంటారు.. ఇది గట్టుపైకి తీసుకువచ్చి నీళ్లల్లో కడిగి బకెట్లలో ఉంచుతారు.. వలకు చిక్కని చిన్న చేపపిల్లలు కావడం, సమూహంగా కదలడంతో వలకు చిక్కవు గనుక ఈ చేపపిల్లలను చీరతో మాత్రమే పట్టుకునేందుకు వీలవుతుంది.. అందుకే వీటికి చీరమేను అనే పేరు వచ్చిందంటారు.. అయితే ఇప్పుడు సీడ్ నెట్ అందుబాటులో ఉండడంతో వీటితోనే చీరమేనును పట్టుకుంటున్నారు.గోదావరిలో అరుదుగా దొరికే ఈ సీజనల్ చీరమేను కోసం మాంస ప్రియులు ఎందుకు అంతగా ఎగబడతారు అంటే వీటితో చేసిన వంటకాలు అంత రుచిగా ఉంటాయని చెబుతుంటారు.. చీరమేను చింతకాయ పులుసు, చీరమేను మసాలా కూర, చీరమేనుతో కలిపి వేసిన గారెలు అబ్బో ఆ టేస్టే వేరే లెవెల్ అంటుంటారు గోదావరి ప్రజలు.. ప్రస్తుతం చీరమేను యానాం చేపలమార్కెట్‌లో దొరుకుతోంది.. ధవళేశ్వరం, అంతర్వేది, ఓడలరేవు ఇలా చాలా ప్రాంతాల్లో ఈ చీరమేను లభ్యం అవుతోంది.. కొంతమంది కిలోల లెక్కన విక్రయాలు చేస్తుండగా కొంత మంది కొలతల ప్రకారం అంటే శేరు, తవ్వ, సోల ప్రకారం కొలిచి అమ్ముతున్నారు. ఇక రోజూ జరిగే యానాం చేపల మార్కెట్‌లో నిర్వహించే వేలంపాటలో ఓ బకెట్ చీరమేను రూ.26 వేలు నుంచి రూ.28 వేలు వరకు ధర పలుకుతుండడం విశేషం.. ఇక్కడి నుంచి విదేశాలకు సైతం ప్యాక్‌చేయించుకుని తీసుకెళ్తున్నారు మాంస ప్రియులు..

## గూగుల్ కు అడ్డంకులు... సీఎం సీరియస్

విశాఖపట్టణం, అక్టోబరు 4, విశాఖ నగర అభివృద్ధిపై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. అందులో భాగంగా దిగ్గజ ఐటి సంస్థలు విశాఖకు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ప్రధానంగా ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకుంది. ఏపీ ప్రభుత్వం భూమిని కేటాయించేందుకు కూడా సిద్ధపడింది. అయితే గూగుల్ సెంటర్ కు ఇవ్వనున్న భూమికి సంబంధించి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. భూసేకరణను వ్యతిరేకిస్తూ కొంతమంది కోర్టులో కేసులు వేశారు. అయితే రైతులకు తెలియకుండా తప్పుడు కేసులు వేసినట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో కూటమి ప్రభుత్వం కఠిన చర్యలకు దిశగా అడుగులు వేస్తోందిఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా చంద్రబాబునువిశాఖ కలెక్టర్ హరేందిర ప్రసాద్ విమానాశ్రయంలో కలిశారు. గూగుల్ డేటా సెంటర్ భూసేకరణ పురోగతి, ఆ ప్రాంత రైతుల అభిప్రాయాలను సీఎం చంద్రబాబుకు కలెక్టర్ వివరించారు. అయితే రైతుల ముసుగులో కొంతమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కేసులు వేసినట్లు చంద్రబాబు తెలుసుకున్నారు. ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు ఆటంకాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రైతులకు సంబంధం లేకుండానే వారి పేర్లతో కేసులు వేయడం.. అందులో చనిపోయిన ఓ రైతు పేరు ఉండడం పై తీవ్రంగా పరిగణించాలని చంద్రబాబు ఆదేశించారు.

# అరకు పర్యాటకులకు కారివాన్...

విశాఖపట్టణం, అక్టోబరు 4, విశాఖపట్నం పర్యాటక రంగానికి కొత్త ఆకర్షణగా 'కారవాన్' వాహనం వచ్చింది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో ప్రారంభించగా.. విశాఖపట్నానికి వాహనం చేరింది. విశాఖపట్నానికి చెందిన శివాజీ అనే వ్యాపారవేత్త రూ.1.4 కోట్లతో ఈ వాహనాన్ని సమకూర్చారు. ఒఖఆఅతో ఒప్పందం చేసుకున్న తర్వాత దీనిని నడుపుతారు. త్వరలో టూర్ ప్యాకేజీ వివరాలు ప్రకటిస్తారు. ఒఖఆఅ ఒప్పందంతో ఇది అరకులోయ, పాడేరు, లంబసింగి వంటి పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులను తీసుకెళ్తుంది.ఆంధ్రప్రదేశ్ టూరిజం ఈ కారవాన్ టూరిజంతో ఒక కొత్త మైలురాయిని చేరుకుంది. పీపీపీ పద్ధతిలో క్యారివ్యాన్ టూరిజంను ప్రారంభించింది. విలాసవంతమైన పర్యాటకాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. విశాఖపట్నం నుండి పర్యాటక ప్రాంతాలకు వెళ్ళడానికి ఒక ప్రత్యేక కారవాన్ సిద్ధం చేశారు. ఈ కారవాన్ సౌకర్యంపై ప్రకృతి ప్రేమికులు చాలా సంతోషంగా ఉన్నారు. ఈ కారవాన్‌లో స్టార్ హోటల్ రేంజ్ సౌకర్యాలతో వివిధ ప్రదేశాలను చూసేందుకు వీలుగా ఉంటుంది. రాష్ట్ర పర్యాటక రంగానికి ఒక మంచి ప్రోత్సాహకమని చెబుతున్నారు.అయితే ఇప్పటికే వీకెండ్‌లో చిన్న, చిన్న కారవాన్లలో వెళ్లడానికి ప్రయాణికులు ఆసక్తి చూపుతున్నారు. అరకు, పాడేరు, లంబసింగి, వంజంగి, అనంతగిరి, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలకు వెళ్తున్నారు. శనివారం ఉదయం బయల్దేరి, ఆదివారం రాత్రికి తిరిగి వస్తున్నారు. ఐదు నుంచి పది మందికి సరిపడేలా, ఏడు సీట్ల కార్లు, 12 సీట్ల వ్యాన్లను కారవాన్లుగా మార్చుతున్నారు. వీటిలో నిద్రపోవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి సోఫాలు, కుర్చీలు ఉంటాయి. కొన్ని చోట్ల మనమే డ్రైవింగ్ చేసుకునే అవకాశం కూడా ఉంది. కుటుంబంతో కలిసి వెళ్లడానికి చాలా మంది ఇష్టపడుతున్నారు. పర్యటనకు వెళ్లే వారి సంఖ్యను బట్టి ఈ వాహనాలు అందుబాటులో ఉంటాయి. గాజువాక, మురలీనగర్, మధురవాడ, బీచ్ రోడ్డు ప్రాంతాల నుండి వీటిని తీసుకోవచ్చు.పర్యటనలకు వెళ్లేవారి కోసం ప్రత్యేక వాహనాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రయాణికులు తమకు నచ్చిన ఆహారాన్ని స్వయంగా వండుకోవచ్చు. ఇందుకోసం వాహనంలోనే స్టవ్, మినీ కిచెన్ ఉంటాయి. కుటుంబ సభ్యులు సరదాగా కూర్చునేందుకు బల్లలు, కుర్చీలు, పిల్లలకు ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి. మ్యూజిక్ నైట్, క్యాంప్‌ఫైర్ వంటి వినోద కార్యక్రమాలు కూడా అందిస్తున్నారు. ప్రయాణ దూరం, ఉండే రోజులను బట్టి రుసుము వసూలు చేస్తారు. వివిధ ప్యాకేజీలు కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కారవాన్‌లను కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు.. త్వరలోనే ప్యాకేజ్ వివరాలపై క్లారిటీ వస్తుందంటున్నారు.

# మారనున్న ఆ 26 రోడ్లు

విశాఖపట్టణం, అక్టోబరు 4, విశాఖపట్నంలో రోడ్ల సదుపాయాలను మెరుగుపరిచే దిశగా వీఎంఆర్డీఏ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.174 కోట్లతో ఏడు రహదారులను నిర్మించనుంది. ఈ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలపగా.. వీఎంఆర్డీఏ టెండర్లను కూడా ఖరారు చేసింది. తాజాగా పనులు ప్రారంభించేందుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ రహదారులను భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ఒత్తిడిని తగ్గించేందుకు నిర్మించనున్నారు. విశాఖపట్నంలో రహదారి మౌలిక సదుపాయాలకు సంబంధించి కీలకమైన అడుగు పడింది. రూ.174 కోట్లతో ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ టెండర్లను ఖరారు చేయటంతో పాటుగా నిర్మాణ పనులను ప్రారంభించింది. 27 కిలోమీటర్ల మేరకు ఈ రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానించే జాతీయ రహదారిపై ప్రయాణీకుల రద్దీని సులభతరం చేసేందుకు ఈ రోడ్లను నిర్మించనున్నారు.భోగాపురం చుట్టుపక్కల ప్రాంతాలైన భీమిలి, ఆనందపురం, గంభీరం, అడవివరం-సోంత్యం వంటి ప్రాంతాలలో ఈ రోడ్లు నిర్మిస్తున్నారు. వీఎంఆర్డీఏ , జీవీఎంసీ, రోడ్లు, భవనాల విభాగం సంయుక్తంగా ప్రతిపాదించిన 15 రోడ్లలో.. ఈ మేరకు ఏడు రోడ్లకు ప్రభుత్వం నుండి ఆమోదం లభించింది. వీటి పనులకు వీఎంఆర్డీఏ టెండర్లను ఖరారు చేసింది.2024లో విశాఖపట్నంలో జరిగిన సమీక్షా సమావేశంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కనెక్టింగ్ మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధికి అనుగుణంగా కనెక్టివిటీని మెరుగుపరచాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే కొన్ని నెలల క్రితం, ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా.. ప్రభుత్వం ఆమోదించింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా వీఎంఆర్డీఏ విశాఖపట్నంను అభివృద్ధి చేస్తుందని ఎఓఖీఆం చైర్మన్ ఎం. ప్రణవ్ గోపాల్ ఇటీవల వెల్లడించారు. ఇందులో భాగంగా విశాఖపట్నంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు కీలకమైన రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.మరోవైపు ఈ ఏడు రోడ్లు త్వరలో అందుబాటులోకి రాబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ప్రయాణ ఒత్తిడిని తగ్గించే ముఖ్యమైన మార్గాలు. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరగా చేరుకోవడానికి ప్రయాణికులకు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. మరోవైపు ఈ ఏడు రోడ్లను ఒకే ప్యాకేజీ కింద పూర్తిచేయాలని వీఎంఆర్డీఏను ప్రభుత్వం ఆదేశించింది. వీటి వ్యయం రూ. 100 కోట్లు దాటిన నేపథ్యంలోఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్స్ట్రక్షన్' కాంట్రాక్ట్ మోడల్ కింద ఏడు రోడ్లకు టెండర్లను ఒకే టెండర్‌గా పిలిచారు. తాజాగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు , వీఎంఆర్డీఏ అధికారులు సింహాచలం సమీపంలోని అడవివరం ప్రాంతంలో ఈ పనులకు శంకుస్థాపన చేశారు.అడవివరం - గండిగుండం.. చిప్పాడ - పోలిపిల్లి.. నేరెళ్లవలస - తాళ్లవలస.. బోయపాలెం - మంగమారిపేట.. పరదేశిపాలెం - గంభీరం.. శివశక్తి నగర్ - ఉడా హరిత ప్రాజెక్టు.. గంభీరం - హైవే.. వరకు 26 కిలో మీటర్ల మేరకు ఈ రహదారులను నిర్మించనున్నారు. ఇక రహదారుల నిర్మాణంలో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోయేవారికి టీడీఆర్ లు ఇస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. నిర్ణీత గడువులోగా ఈ రోడ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# మంత్రులకు ఫుల్ క్లాస్

విజయవాడ, అక్టోబరు 4, కారణాలు ఏమైనా కావచ్చు కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారా? అసెంబ్లీ సమావేశాల్లో కావాలనే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారా? ఇకపై వారి నోటికి కళ్లెం వేయాల్సిందేనా? కేబినెట్ భేటీ తర్వాత సీఎం చంద్రబాబు మంత్రులకు ఏం చెప్పారు? నోరు జారిన ఎమ్మెల్యేలకు తాళం వేయాల్సిందేనని ఎందుకన్నారు? ఇవే ప్రశ్నలు చాలామంది ఎమ్మెల్యేలను వెంటాడుతున్నాయి. బాబు క్లాస్ వెనుక, ఇక వారికి నోళ్లకు తాళం. శుక్రవారం కేబినెట్ భేటీ తర్వాత సీఎం చంద్రబాబు మంత్రులతో కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో కొందరు ఎమ్మెల్యేలు ఇష్టానుసారంగా మాట్లాడారు. ఒకానొక దశలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేస్థాయికి వెళ్లారు. వెంటనే వాళ్లని పిలిపించుకుని మరీ క్లాస్ పీకారు. కేబినెట్ భేటీ తర్వాత కూడా ఇదే విషయంపై రియాక్ట్ అయ్యారు సీఎం చంద్రబాబు. ఇష్టానుసారంగా మాట్లాడే సభ్యులను నియంత్రించాల్సిన బాధ్యత జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులదేని తేల్చిచెప్పారు. ఇన్‌ఛార్జి మంత్రులకు-శాసనసభ్యులకు మధ్య సమన్వయం ఉండాల్సిందేనన్నారు. అది ఎక్కడో మిస్సవుతుందన్నారు. ఆ విషయాన్ని చాలామంది మంత్రులు మర్చిపోయినట్లు ఉన్నారంటూ క్లాస్ తీసుకున్నారు. ఇన్‌ఛార్జుల మంత్రులదే బాధ్యత. జిల్లాల్లో పాలనా వ్యవహారాలు చూడటానికి ఇన్‌ఛార్జి మంత్రులు అవసరం లేదన్నారు. అందుకు కలెక్టర్లు ఉన్నారని అన్నారట. ఎమ్మెల్యేలతో సమన్వయం, పొలిటికల్ మేనేజ్‌మెంట్, కూటమి పార్టీల మధ్య సమన్వయం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులకు జిల్లాలో ఎమ్మెల్యేలపై నియంత్రణ లేకపోతే ఎలాని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో కొందరు ఎమ్మెల్యేలు తెలిసో తెలియకో పరిధులు దాటి ఉండవచ్చని, అలా జరగకుండా చూడాల్సింది ఇన్‌ఛార్జి మంత్రులేనన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఫ్లోర్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమని, ఆ బాధ్యత ఇన్‌ఛార్జి మంత్రులు తీసుకోవాలన్నది సీఎం మాట. మంత్రులు వారి వారి శాఖలకు సంబంధించి విపక్షాల నుంచి ఎలాంటి విమర్శలు రాకుండా చూసుకోవాలన్నారు. ఒకవేళ వస్తే వెంటనే వెంటనే కౌంటర్ ఇచ్చేదిగా ఉండాలన్నారు. మంత్రులు తాము ఇన్‌ఛార్జులుగా ఉన్న జిల్లాలకు ఆటో డ్రైవర్లకు ఆర్థికసాయం పంపిణీ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. కేబినెట్ సమావేశానికి నలుగురు మంత్రులు రాలేదు. వారిలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ జ్వరంతో బాధపడుతుండడంతో రాలేదు. మరో ఇద్దరు టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్ విదేశీ పర్యటనలో ఉన్న విషయం తెల్సిందే. సీఎం చంద్రబాబు.. మంత్రులకు క్లాస్ తీసుకున్న విషయం తెలియగానే కొందరు ఎమ్మెల్యేలు రకరకాలుగా ఆఫ్ ద రికార్డులో చర్చించుకుంటున్నారు. మొత్తానికి ఓవరాల్‌గా పరిశీలిస్తే ఇన్ ఛార్జ్ మంత్రులకు సీఎం చంద్రబాబు ఫుల్ రైట్స్ ఇచ్చినట్టు కనిపిస్తోంది

## మాగుడు గడ్డితో ఉపాధి, ఆదాయం

అనంతపురం, అక్టోబరు 4, మాగుడు గడ్డి కొరతతో సతమతమైన ఇద్దరు రైతులు, ఉమామహేష్, నజీర్‌లు ప్రభుత్వ రాయితీతో మొక్కజొన్న ఆధారిత మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించారు. ఇది విజయవంతంగా నడుస్తూ, తమ అవసరాలు తీర్చడమే కాకుండా 20 మందికి ఉపాధి కల్పిస్తోంది. హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాల నుండి భారీ డిమాండ్ ఉంది. ఈ కేంద్రం ద్వారా రైతులు మంచి ఆదాయం పొందుతూ, కలెక్టర్ ప్రశంసలు అందుకున్నారు.ఇద్దరు రైతులు తమ పొట్టేళ్లకు మేతకు మాగుడు గడ్డి కోసం ఇబ్బందిపడ్డారు. ఇతర ప్రాంతాల్లో గడ్డి కోసం తిప్పలుపడ్డారు. అప్పుడు స్థానికంగానే ఉత్పత్తి చేయాలనే ఆలోచనతో, ప్రభుత్వ రాయితీతో యంత్రాలు కొని, మొక్కజొన్న ఆధారిత మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పుడు వారు దానిని విజయవంతంగా నడుపుతూ.. ఈ కేంద్రం ద్వారా కేవలం తమ అవసరాలు తీర్చుకోవడమే కాదు మరో 20 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వీరు కూడా ఉపాధి, ఆదాయం పొందుతున్నారు.మాగుడు గడ్డి కోసం మొక్కజొన్న పంటను కోతకు రాకముందే పాల కంకి దశలోనే రైతుల నుంచి కొనుగోలు చేస్తారు. మొక్కజొన్న ఎకరా పంటను రూ.30 వేల నుంచి రూ.42 వేలకు తీసుకుంటారు. ఈ మొక్కజొన్న పంటను యంత్రాల సాయంతో నూర్పిడి చేస్తారు. అనంతరం దీనికి కొన్ని పోషకాలు కూడా కలుపుతారు.. దానిని మాగుడు గడ్డి బేల్స్‌గా మారుస్తారు. ఈ దీనిని పశువులు, పొటేళ్లకు దాణాగా వినియోగిస్తారు. ఈ మాగుడు గడ్డిని టన్ను రూ.6,500 నుంచి రూ.7 వేల వరకు ధర పలుకుతుంది.విడపనకల్లు మండలం కరకముక్కలకు చెందిన ఉమామహేష్, పాల్తూరుకు చెందిన నజీర్ మాగుడు గడ్డి ప్రాధాన్యతను గుర్తించారు. వారు ఆరు యంత్రాలు, మూడు ట్రాక్టర్లు కొనుగోలు చేసి, ఏడాదిలో పది నెలలపాటు మాగుడు గడ్డిని ఉత్పత్తి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.1.20 కోట్లు పెట్టుబడి పెట్టగా, రూ.45 లక్షలు రాయితీగా వచ్చింది. ప్రస్తుతం వారు నెలకు రూ.1.20 లక్షలు రుణ ఈఎంఐ చెల్లిస్తున్నారు. దీనితోపాటు, నెలకు రూ.1.5 లక్షలు నిర్వహణ ఖర్చుల కోసం వెచ్చిస్తున్నారు.ఈ మాగుడు గడ్డికి డిమాండ్ కూడా ఉంది.. హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, శ్రీకాళహస్తి, నెల్లూరు వంటి ప్రాంతాల్లోని రైతులు ఆర్డర్లు పెట్టి మరీ కొనుగోలు చేస్తున్నారు. దీనిని పశువులు, జీవాల మేతకు ఉపయోగించుకుంటున్నారు. అంతేకాదు అనంతపురం జిల్లా కలెక్టర్ కూడా ఈ మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రం గురించి తెలిసి రైతులను అభినందించారు. తాము గతంలో పశువుల, జీవాల మేత విషయంలో ఇబ్బంది పడ్డామని.. ఈ సమస్యకు పరిష్కారంగా ఇలా మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రం దిశగా ఆలోచన చేశామన్నారు. తమ ప్రయత్నం ఫలించిందని.. ఈ మాగుడు గడ్డి ఒక బేల్ రెండు నెలలకుపైగా నిల్వ ఉంటుందని.. ఒకవేళ బేల్ విప్పితే వారం మాత్రమే వాడుకోవచ్చని తెలిపారు రైతులు. మొత్తం మీద ఇద్దరు రైతులకు వచ్చిన వినూత్న ఆలోచనతో వారు అవసరాలు తీరడంతో పాటుగా ఆదాయం కూడా వస్తోంది.. అలాగే మరికొందరికి ఈ కేంద్రం ద్వారా ఉపాధి కూడా కల్పిస్తున్నారు.

## అఖిలకు ఎదురుదెబ్బలు

కర్నూలు అక్టోబరు 4, ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గంగుల కుటుంబం ఎటు వెళ్లింది? అఖిలప్రియ దెబ్బకు నిలబడలేకపోతున్నారా? లేక మౌనంగానే కొంతకాలం ఉండటం మంచిదని భావిస్తున్నారా? అన్నదిమాత్రం తెలియడం లేదు. పార్టీ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డి మాత్రం యాక్టివ్ గా పాల్గొనడం లేదని తెలిసింది. ఆయన తన వద్దకు వచ్చే కార్యకర్తలతో సమావేశం కావడం మినహాయించి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పర్యటనలకు ఆసక్తి చూపడం లేదని సమాచారం. అందుకే గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డి కొంత కాలం వెయిట్ చేసిన తర్వాత తిరిగి యాక్టివ్ అవ్వడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. నంద్యాల జిల్లాలో ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డిని పార్టీ నాయకత్వం ఇటీవల ప్రశ్నించిందని సమాచారం. ఆళ్లగడ్డలో 2019 ఎన్నికల్లో అప్పటి టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియను ఓడించి గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత అయితే 2019 లో జరిగిన ఎన్నికల్లో రెండు సీట్లను భూమా కుటుంబం కోల్పోయింది. ఆళ్లగడ్డలో గంగుల కుటుంబాన్ని రంగంలోకి దింపిన వైసీపీ విజయం సాధించింది. గంగుల కుటుంబం ఎప్పటి నుంచో ఆళ్లగడ్డపై పట్టు సాధించాలన్న ప్రయత్నంలో ఉంది. 1985లోనే గంగుల కుటుంబం ఆళ్లగడ్డ నుంచి గెలిచింది. ఆ తర్వాత 2019 వరకూ ఆ కుటుంబానికి గెలుపు దక్కలేదు. మూడున్నర దశాబ్దాల తర్వాత గంగుల ఇంట్లో గెలుపు బాజాలు వినిపించాయి. 2019 ఎన్నికల్లో గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి గెలుపొందారు. దీంతో భూమా కుటుంబానికి సరైన ప్రత్యర్థి గంగుల అని ప్రజలు కూడా గుర్తించినట్లయింది అయితే 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోవడంతో పాటు ఆళ్లగడ్డలోనూ గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి కూడా డీలా పడ్డారు. మొన్నటి ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఓటమి పాలయినా ఆళ్లగడ్డలో తమ గెలుపు ఖాయమని భావించారు. కానీ ఆళ్లగడ్డ ప్రజలు కూడా గంగుల బిజేంద్రనాథ్ రెడ్డిని ఓడించారు. దీంతో ఆయన ఒకింత డీలా పడ్డారని తెలిసింది. దీంతో పాటు అఖిలప్రియ భూమా కుటుంబ సభ్యుల మధ్య తలెత్తిన విభేదాలను కూడా సక్రమంగా ఉపయోగించుకోలేకపోతున్నారన్న కామెంట్స్ ఆళ్లగడ్డలో వినిపిస్తున్నాయి. గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి మరోసారి తన గెలుపు ఖాయమని, అయితే మరికొంత కాలం తర్వాత పార్టీలో యాక్టివ్ అవుతానని సన్నిహితులకు చెబుతున్నట్లు తెలిసింది. మొత్తం మీద అఖిలప్రియ దెబ్బకు గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి అండర్ గ్రౌండ్ లోకి వెళ్లారంటూ సెటైర్లు వినపడుతున్నాయి

## ఒంగోలు " ఆటో డ్రైవర్ల సేవలో ఆనం"

ఒంగోలు, ఒంగోలు ఆటో డ్రైవర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఆటో డ్రైవర్ల సేవలో " మెగా ర్యాలీ నిర్వహించారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆటో డ్రైవర్లు ఇచ్చిన ఖాకి చొక్కాను ధరించి ర్యాలీని ప్రారంభించారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ?15,000 ఆర్థిక సహాయం కూటమి ప్రభుత్వం అందిస్తోంది. ఆటో డ్రైవర్లు ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఒంగోలు వీధుల్లో ర్యాలీ కొనసాగింది. ఒంగోలు బస్టాండ్ సెంటర్లోని ఆటో స్టాండ్ వద్దనుంచి ర్యాలీ ప్రారంభం అయింది. ప్రకాశం జిల్లా ఇన్చార్జి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతులమీదుగా జెండా ఊపి ర్యాలీ ప్రారంభం అయింది. మంత్రి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడివుంది. పేద, మధ్యతరగతి జీవనోపాధికి తోడ్పడే సంక్షేమ పథకాలకు ప్రజల నుండి ప్రశంసల వర్షం కురుస్తోందిని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. 2025-26 సంవత్సరానికి ఆటో డ్రైవర్ సేవలో ప్రకాశం జిల్లా మొత్తం 11356 మంది లబ్ధిదారులకు 17కోట్ల 3 లక్షల 40 వేల రూపాయల మెగా చెక్కు ను మంత్రి ఆనం అందచేసారు. ఒంగోలు నియోజక వర్గ పరిధిలో 2401 మందికి 3 కోట్ల 60 లక్షల 15 వేల రూపాయల మెగా చెక్కు ను మంత్రి ఆనం అందించారు.

# పొద్దు తిరుగుడు విత్తనాలతో ఇలా చేస్తే బీపీ, డయాబెటిస్ కంట్రోల్..!!



పొద్దు తిరుగుడు విత్తనాలు. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఇమిడి ఉన్నవి. చాలా మంది వీటిని తినేందుకు అంతగా ఇష్టపడరు. కానీ ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిల్లో ఉండే మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులతోపాటు ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు గుండెకు ఎంతో మేలు చేస్తాయి. ఇవి మన శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. బీపీ తగ్గేలా చేస్తాయి. పొద్దు తిరుగుడు విత్తనాలు టే మెదడు పనితీరు మెరుగు పడుతుంది. కణాల నిర్మాణం సరిగ్గా జరుగుతుంది. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. ఈ విత్తనాల్లో ఉండే మెగ్నిషియం గుండె వేగంగా కొట్టుకోవడాన్ని తగ్గిస్తుంది. దీంతో హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ విత్తనాల్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పొద్దు తిరుగుడు విత్తనాలను తినడం వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఈ విత్తనాల్లో జింక్, సెలీనియం, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. ఈ విత్తనాల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. నాన్ వెజ్ తినని వారికి ఈ విత్తనాలను చక్కని ఆహారంగా చెప్పవచ్చు. ! ఈ విత్తనాలను తింటే ప్రోటీన్లు లభించి శరీరానికి శక్తి అందుతుంది. ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. నీరసం, అలసట తగ్గిపోతాయి. పొద్దు తిరుగుడు విత్తనాలను గుప్పెడు మోతాదులో తినవచ్చు. అధికంగా తింటే వికారం, వాంతికి వచ్చినట్లు అనిపించడం, పొట్టలో అసౌకర్యంగా ఉండడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ విత్తనాలను నేరుగా తింటే వికారంగా అనిపిస్తుంది. కనుక పెనంపై కాస్త వేయించి తింటే మంచిది. పొద్దు తిరుగుడు విత్తనాలను సాయంత్రం సమయంలో స్నాక్స్‌లా తినవచ్చు. లేదా రాత్రి నిద్రకు ముందు తినవచ్చు. ఉదయం వ్యాయామం చేసిన తరువాత కూడా తినవచ్చు. ఇలా ఈ విత్తనాలను రోజూ తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# లెమన్ టీలో ఇవి కలిపితే.. టేస్ట్ వేరే లెవెల్

లెమన్ టీని ఇష్టపడని వారెవరూ ఉండరు. టీ తాగే ప్రతి ఒక్కరూ దీని టేస్టుకు సలాం కొట్టాల్సిందే. ఇందులో అల్లం వంటివి కలుపుకొంటే రుచి మరింత పెరుగుతుంది. రోగనిరోధక శక్తిని పెంచే ఔషధ గుణాలు అల్లంలో పుష్కలంగా ఉన్నాయి. ఇది జలుబు, జ్వరం వంటి వాటికి ఓ చక్కటి హోమ్ రెమెడీ. శ్వాసనాళ ఇన్ఫెక్షన్ల తగ్గడంలో అల్లం సహాయపడుతుంది. అలాగే దగ్గు, గొంతు నొప్పి, బ్రోన్కైటిస్ వంటి సమస్యలకు కూడా ఎంతో ప్రభావం



చూపుతుంది. అల్లంలో థర్మోజెనిక్ లక్షణాలు ఉన్నాయి. ఇది చలిలో శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. జలుబు నుండి ఉపశమనం పొందడానికి, బ్యాక్టీరియా, శిలీంధ్రాల ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఆయుర్వేదంలో అల్లాన్ని అత్యంత ముఖ్యమైన మూలిక పరిగణిస్తారు. ఆయుర్వేద వైద్యులు అల్లాన్ని శక్తివంతమైన జీర్ణ సహాయకారిగా సూచిస్తారు. జీర్ణ శక్తిని పెంచుతుంది. ఫలితంగా సకాలంలో ఆకలి వేస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. లెమన్ టీలో అల్లం, శొంఠి, పుదీనా, తేనె వంటివి వేస్తే మరింత టేస్టీగా మారుతుంది. వీటిని కలిపిన లెమన్ టీ తాగడం వల్ల అటు ఆరోగ్యానికి కూడా మంచిదే. అద్భుతమైన ఆయుర్వేద గుణాలున్న అల్లాన్ని ఎలా ఉపయోగించాలో, వీటిని కలిపిన లెమన్ టీ ఎలా తయారు చేస్తారో ఇప్పుడు తెలుసుకుందాం. లెమన్- అల్లం టీ అల్లం- లెమన్ టీ సేవించడం వల్ల కెఫిన్ ప్రభావాన్ని తగ్గించవచ్చు. దీనివల్ల కలిగే దుష్ప్రభావాలు లేకుండా కెఫిన్ తీసుకున్నంత తాజాగా, ఉత్సాహంగా శరీరాన్ని ఉంచుతుంది. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "భారత్ లో తాలిబన్ మంత్రి టూర్ ...! ఐరాస కీలక నిర్ణయం..!" తయారీ విధానం.. దీన్ని తయారు చేయడానికి ముందుగా ఒక గిన్నెలో నాలుగున్నర కప్పుల నీటిని తీసుకోవాలి. దాన్ని మరిగించాలి. నీరు మరిగేటప్పుడు అందులో అల్లం ముక్క వేయాలి. ఆ సమయంలోనే కొన్ని తులసి ఆకులను పేస్ట్ చేయాలి. ఈ పేస్టను మరిగే నీటిలో వేసి, రెండు టేబుల్ స్పూన్ల ధనియాలు కలపాలి. 2 నుండి 3 నిమిషాల పాటు మరిగించాలి. టీని కప్పుల్లో వడకట్టాలి. రుచి కోసం ఓ టేబుల్ స్పూన్ నిమ్మరసం, బెల్లం కలపాలి. వేడిగా ఉన్నప్పుడే తాగాలి. టీమిండియాకు ఏబీ డివిలియర్స్ షాక్..! " అల్లాన్ని దంచి రసం తీయాలి. దాన్ని ఓ గ్లాసు/పాత్రలో వడపోయాలి. దీన్ని అయిదు నుండి ఆరు రోజుల వరకు రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేసుకోవచ్చు. రెండు టేబుల్ స్పూన్ల అల్లం రసాన్ని రెండు టేబుల్ స్పూన్ల తేనెతో కలిపి, ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో సేవించాలి. దీనివల్ల జీర్ణక్రియ ఇబ్బందులు అన్నీ తొలగిపోతాయి. పుచ్చకాయ అల్లం పుదీనా కూలర్ ఒక పుచ్చకాయలో పావు వంతు తీసుకుని, తొక్క తీసి, గింజలు తీసేయాలి. దాన్ని ముక్కలుగా కోసి, బ్లెండర్ జార్‌లో పిండాలి. ఒక అల్లం ముక్క, 1/4 కప్పు పుదీనా ఆకులు, ఉప్పు, మిరియాల పొడి, రెండు టేబుల్ స్పూన్ల తేనె కలపాలి. అన్నింటినీ కలిపి బ్లెండ్ చేసి, ఆపై స్ట్రైనర్ ద్వారా వడకట్టి తాగాలి.

# మీలో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? వెంటనే అలర్ట్ కావాల్సిందే..!!

శరీరంలో కనిపించే ప్రతీ లక్షణం.. ఒక సంకేతమే. ఆరోగ్య పరంగా అవయవాల పని తీరును ఈ లక్షణాలతో ప్రాథమికంగా గుర్తించవచ్చు. ఈ సమయంలోనే అప్రమత్తం అయితే ప్రమాదం నుంచి తప్పించుకునే అవకాశం ఉంటుంది. బీపీ, షుగర్ మాదిరిగానే ఫ్యాటీ లివర్ డిసీజ్ కూడా ఈ మధ్యకాలంలో ఎక్కువగా వినిపిస్తోంది. ముఖ్యంగా నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అనేది నిశ్శబ్దంగా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందంటున్నారు. ఈ వ్యాధి ప్రారంభ దశలోనే సంకేతాలు శరీరం లో కనిపిస్తాయి. ఈ లక్షణలు ఉంటే వెంటనే అప్రమత్తం కావాలని వైద్యులు సూచిస్తున్నారు. యువతలో ఫ్యాటీ లివర్ వ్యాధి సర్వసాధారణంగా మారింది. ఫ్యాటీ లివర్ సమస్య గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోకుంటే సిర్రోసిస్‌గా మారే అవకాశం ఉంటుంది. ఫ్యాటీ లివర్ వ్యాధికి సంబంధించిన మొదటి సంకేతాల్లో అకస్మాత్తుగా లేదా కారణం లేకుండా బరువు పెరగడం ఒకటి. తీవ్రమైన అలసట లేదా బలహీనత అనేది ఫ్యాటీ లివర్ వ్యాధి సంకేతం. శక్తి జీవక్రియలో కాలేయం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, కాబట్టి అది సరిగ్గా పనిచేయనప్పుడు, శరీరంలో శక్తి స్థాయిలు తక్కువగా ఉండవచ్చని తెలిపారు. పొట్ట పైభాగాన కుడివైపు నొప్పి, వాపు ఫ్యాటీ లివర్ వ్యాధిని సూచిస్తుంది. మూత్రం లేదా మలంలో ఏవైనా మార్పులు వస్తే వాటిని నిర్లక్ష్యం చేయ కూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో ముదురు రంగు మూత్రం, పాలిపోయిన మలం కాలేయ పనితీరులో లోపానికి సంకేతాలు. షుగర్ టెస్ట్ లో చక్కెర, ఇన్సులిన్ నిరోధకత ఉన్నట్లు తేలితే, కాలేయ పనితీరును కూడా తనిఖీ చేసుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. ఫ్యాటీ లివర్ వ్యాధి ఉన్నవారిలో ఇన్సులిన్ నిరోధకతతో కూడిన అధిక రక్త స్థాయిలు సాధారణంగా కనిపిస్తాయని,



ఇది కాలక్రమేణా టైప్ 2 మధుమేహం, మెటబోలిక్ సింద్రోమ్ వచ్చే ప్రమాదాన్ని కూడా పెంచుతుందని హెచ్చరిస్తున్నారు. రక్తంలో కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ వంటి అధిక స్థాయిలో కొవ్వులు ఉంటాయని అధ్యయనంలో పేర్కొంది. దీంతో.. ఇలాంటి లక్షణాలు కనిపించిన వెంటనే లివర్ పరీక్ష చేయించుకోవటం.. వైద్యుడిని సంప్రదించటం అవసరమని నిపుణులు సూచనలు చేస్తున్నారు. నిర్లక్ష్యంగా చేస్తే ఇతరత్రా సమస్యలకు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నారు. ప్రారంభ దశలోనే అప్రమత్తం కావటం ద్వారా ఫ్యాటీ లివర్ ను చికిత్స ద్వారా నియంత్రించే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. ప్రస్తుత యువతలో కదలికలు లేని జీవన శైలి.. గంటల తరబడీ కంప్యూటర్ల ముందు కూర్చోవటం.. వ్యాయామం లేకపోవటం.. జంక్ ఫుడ్స్ ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. దీంతో.. ఫ్యాటీ లివర్ లక్షణాలను గుర్తిస్తే వెంటనే అప్రమత్తం కావాలని వైద్యులు సూచిస్తున్నారు.

# ఇంట్లో వైఫై ఉందా? ప్రెగ్నెన్సీ సమయంలో నెగ్లెక్ట్ చేస్తే తగిన మూల్యం తప్పకపోవచ్చు

ప్రెగ్నెన్సీ సమయంలో నిరంతరాయంగా మొబైల్ ఫోన్ వాడటం వల్ల కొన్ని దుష్పరిణామాలు సంభవిస్తాయని గైనకాలజిస్టులు సూచిస్తోన్నారు. స్మార్ట్ ఫోన్లకు ఇంటర్నెట్ తప్పనిసరిగా వినియోగిస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో దాని వల్ల కూడా పుట్టబోయే బిడ్డకు అనారోగ్య హేతువు అవుతుందని హెచ్చరిస్తోన్నారు. ఇంటర్నెట్ కోసం ఇంట్లో వైఫై వినియోగించడం కూడా అంత మంచిది కాదని స్పష్టం చేస్తోన్నారు. రాత్రంతా వైఫై ఆన్‌లో ఉండటం వల్ల అందులో నుంచి వెలువడే సిగ్నల్స్ ఇబ్బందులు కలిగిస్తాయని చెబుతున్నారు. స్మార్ట్ ఫోన్లకు ఇంటర్నెట్ సౌకర్యం కోసం వైఫై రూటర్లు, ఇతర వైర్‌లెస్ పరికరాలపై ఆధారపడుతుంటారు మహిళలు. ఇవి రేడియోఫ్రీక్వెన్సీ ఎలక్ట్రోమాగ్నెటిక్ ఫీల్డ్‌లను ( విడుదల చేస్తాయి. ఇవి నాన్-అయొనైజింగ్ రేడియేషన్లు. అంటే- ఎక్స్ రే లేదా సిటి స్కాన్‌ల మాదిరిగా డీఎన్ఏను నేరుగా దెబ్బతీసేంత శక్తి వీటికి ఉండదు. దీని తీవ్రత ఆ స్థాయిలో లేనప్పటికీ.. ప్రతి నిమిషం వైఫై ఆన్ లో ఉండటం వల్ల రిథమిక్ గా దాని తరం గాలు గర్భంపై దుష్ప్రభావాన్ని చూపుతాయి. పిండాన్ని ప్రభావితం చేస్తాయి. గర్భంలో బిడ్డ మెదడు, నాడీ వ్యవస్థ అభివృద్ధి చెందుతున్నప్పుడు- ఈ రేడియోఫ్రీక్వెన్సీ



ఎలక్ట్రోమాగ్నెటిక్ ఫీల్డ్ ప్రభావం చూపుతుందనే వాదన ఉంది. మరిన్ని కనుగొనండి క్రీడా వార్తల సేవలు ట్రావెల్ గైడ్ సైన్స్ ఢ టెక్ సినిమా వార్తలు ఆట తెలుగు వార్తలు నియర్ ఫీల్డ్ ఎఫెక్ట్ అంటే.. ఫోన్ ను దగ్గర పెట్టుకోవడం, ఇయర్ ఫోన్స్/హెడ్ ఫోన్స్ ను పెట్టుకోవడం లేదా పొట్టపై ఫోన్ పెట్టుకోవడం వంటి చర్యలు ప్రత్యక్ష స్పర్శ కిందికి వస్తాయి. ఇది మరింత ప్రమాదానికి దారి తీస్తుంది. ఫార్-ఫీల్డ్: వైఫై రూటర్లు, సెల్ టవర్లు లేదా ఇతరుల పరికరాల నుండి వచ్చే సిగ్నలింగ్ ప్రభావం. గర్భధారణ సమయంలో.. గర్భధారణ సమయంలో హార్మోన్ల మార్పులు సహజం. తరచూ బ్లడ్ ప్రెషర్ లో హెచ్చుతగ్గులు నమోదవుతు ంటాయి. అలాంటప్పుడు వైఫై/మొబైల్/ఇంటర్నెట్ వినియోగం దీన్ని మరింత పెంచుతుంటుంది. పిండాన్ని బలహీనపరుస్తుంది. గర్భస్రావం ప్రమాదం: వైఫై వంటి ఇంటర్నెట్ పరికరాలు, పవర్ లైన్ల నుండి అధిక స్థాయి అయస్కాంత క్షేత్రాలకు గురైన మహిళల్లో గర్భస్రావం రేటు ఎక్కువ. ఐరాస కీలక నిర్ణయం..!' పరోక్షంగా పిండం ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఫోన్‌లను నేరుగా పొట్టపై పెట్టుకోవడం వల్ల పిండాన్ని రేడియేషన్ ప్రభావానికి మరింత చేరువ చేసినట్టవుతుంది. అలాగే- ఇయర్/ హెడ్ ఫోన్లను చెవికి పెట్టుకుని ఎక్కువసేపు ఫోన్ కాల్స్ మాట్లాడటం కూడా నియర్-ఫీల్డ్ ప్రభావాన్ని పెంచుతుంది. ప్రెగెన్సీ సమయంలో వైఫై సిగ్నల్స్ ఎక్కువగా ఉండే ప్రాంతాలు.. అంటే ఐటి కార్యాలయాలు, కాల్ సెంటర్లు లేదా మల్టీ రూటర్లు ఉన్న క్లాస్ రూమ్ ల వంటి ప్రదేశాలకు దూరంగా ఉండటం మంచిది. గర్భధారణ సమయంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈఎమ్ఎఫ్ రేంజ్ కు దూరంగా ఉండటం మంచిదని ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం స్టాండర్డ్ ప్రొటోకాల్ సైతం పేర్కొంటోంది. అలాగని మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ కు దూరం కావాల్సిన అవసరం లేదు. నియర్ ఫీల్డ్ ప్రభావాన్ని మాత్రం తగ్గించుకోవాల్సి ఉంటుంది. ఫోన్‌ను చెవికి పట్టుకునే బదులు స్పీకర్ ఫోన్ ఉపయోగించండి. ఫోన్‌ను మీ కడుపుపై ఉంచవద్దు. నిద్రిస్తున్నప్పుడు మొబైల్ ను కనీసం 30 సెంటీ మీటర్ల దూరంలో ఉంచండి. దిండు కింద ఫోన్‌ను పెట్టవద్దు. రాత్రిపూట వైఫై రౌటర్లను ఆఫ్ చేయాలి. ఎక్కువ సేపు ఫోన్ మాట్లడకూడదు. దీనికి బదులుగా టెక్స్ట్ మీద ఆధారపడవచ్చు. ఇది ఎక్స్పోజర్ సమయాన్ని తగ్గిస్తుంది.


# జ్యూస్.. ఇప్పుడు టాప్ ట్రెండింగ్ జ్యూస్.. ఎందుకంటే





ఏ బి సి జ్యూస్.. ఇప్పుడు చాలామంది దీని యొక్క ప్రయోజనాలను తెలుసుకొని, దీన్ని తాగడానికి ఇష్టపడుతున్నారు. అసలు ఏమిటి ఏబిసి జ్యూస్? దేనితో ఈ జ్యూస్ ని తయారు చేస్తారు? ఇది జ్యూస్ ను తాగడం వల్ల కలిగే లాభాలు ఏమిటి? ఎందుకు ఇప్పుడు ఇది టాప్ ట్రెండింగ్ లో ఉంది? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఏబీసీ జ్యూస్ లో ఫుల్ పోషకాలు ఆపిల్, బీట్‌రూట్, క్యారెట్‌ల మిశ్రమమే ంఃఅ జ్యూస్. ఈ జ్యూస్ మొత్తం ఆరోగ్యానికి మద్దతునిచ్చే ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంది. ఏబిసి జ్యూస్ లో విటమిన్లు ం, ః6, అ మరియు ఐ ఉంటాయి. ఇది పొటాషియం మరియు మాంగనీస్ వంటి ఖనిజాలను కూడా అందిస్తుంది. ఈ పోషకాలు రోగనిరోధక శక్తి మరియు చర్మ ఆరోగ్యానికి సహాయపడతాయి.' ఈ జ్యూస్ తో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఏబిసి జ్యూస్ లో యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించడంలో కీలక భూమిక పోషిస్తాయి. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించటానికి సహాయపడతాయి. ఏబిసి జ్యూస్ లో అధిక ఫైబర్ కంటెంట్ ఉండటం వల్ల మన జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గట్ హెల్త్ ను ప్రోత్సహిస్తుంది. ఏబిసి జ్యూస్లో బీట్రూట్ యొక్క డీటాక్సిఫైయింగ్ లక్షణాలు ఉండటం వల్ల క్రమం తప్పకుండా ఈ జ్యూస్ ను తీసుకుంటే కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. గుండెకు ఆరోగ్యం మాత్రమే కాదు ఈ బెనిఫిట్స్ కూడా మన శరీరంలో రక్తప్రసరణను మెరుగుపరచడం ద్వారా హృదయ ఆరోగ్యానికి మద్దతునిస్తుంది. బీట్రూట్ లోని నైట్రేట్లు రక్తనాళాలను వెడల్పు చేయడంలో సహాయం చేస్తాయి. రక్తపోటును తగ్గిస్తాయి. ఈ జ్యూస్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి దోహదం చేస్తుంది. గుండె సంబంధిత ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. విటమిన్ ఏ కారణంగా ఈ జ్యూస్ తాగిన వారి కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నైట్ బ్లైండ్నెస్ నివారించడానికి, మంచి కనుదృష్టి కోసం ఈ జ్యూస్ ను తీసుకోవడం ఎంతో మంచిది. బరువు తగ్గేందుకు మంచి ఛాయిస్ తక్కువ కేలరీలతో ఉండే ఈ జ్యూస్ ను తీసుకోవడం వల్ల వెయిట్ మేనేజ్మెంట్ సాధ్యమవుతుంది. అదనపు క్యాలరీలను చేర్చకుండా బరువు నిర్వహణకు ఈ జ్యూస్ అద్భుతంగా పనిచేస్తుంది.ఎన్నో పోషక విలువలతో, ఆరోగ్య ప్రయోజనాలతో ఉన్న ఈ జ్యూస్ ను టైప్ 2 డయాబెటిస్ ,కొన్ని రకాల క్యాన్సర్లు, గుండె జబ్బులు ఉన్నవారు తీసుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. అన్ని వయసుల వారికి ఏబీసి జ్యూస్ ఈ జ్యూస్ మన శరీరానికి శక్తిని సరఫరా చేయడమే కాకుండా ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది.

## నాటు కోడితో నలభై రకాల లాభాలు.. అందుకే ఫుల్ డిమాండ్!

బ్రాయిలర్ కోడి కంటే నాటుకోడి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిలో బోలెడన్ని పోషక విలువలు ఉంటాయి. నాటుకోడి రుచికి కూడా చాలా బాగుంటుంది. భారతీయ వంటకాలలో నాటుకోడికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. సహజ వాతావరణంలో పెరిగే ఈ కోడి మన శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తుంది. నాటుకోడి లో తక్కువ కొవ్వు కంటెంట్ ఉంటుంది. కాబట్టి ఇది ఆరోగ్యపరంగా మంచిదిగా పరిగణించబడుతుంది. నాటుకోడిలో ఫుల్ పోషకాలు నాటు కోడిలో ప్రోటీన్, ఐరన్, జింక్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. నాటు కోడిలో ఉండే పోషకాలు మన కండరాల వృత్తికి మద్దతునిస్తుంది. మన రోగనిరోధక శక్తిని



పెంపొందిస్తుంది. నాటుకోడి మాంసం మన గుండె ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తుంది. అంతేకాదు ఇది మన జీర్ణ ప్రక్రియకు కూడా ఎంతగానో దోహదం చేస్తుంది. బాయిలర్ కోడి తో పోల్చుకుంటే నాటుకోడి త్వరగా జీర్ణమవుతుంది. నాటు కోళ్ళు తింటే ఆరోగ్య ప్రయోజనాలు నాటు కోళ్లు నేచురల్ గా పెరుగుతాయి కాబట్టి ఇవి మన శరీరానికి మంచి ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. వీటిని ఒక సురక్షితమైన ఆహారపు ఎంపికగా చెప్పవచ్చు. నాటుకోడి లో సహజమైన పోషకాలు ఉంటాయి. కాబట్టి ఇది శరీరానికి సహజమైన శక్తిని అందిస్తుంది. రుచిలో, పోషకాలలో నాటుకోడి మాంసానికి మరేదీ పోటీ కాదు. ఫారం లో తెచ్చే బ్రాయిలర్ కోడి కంటే నాటుకోడి రుచి అమోఘంగా ఉంటుంది.





# మళ్లీ స్పీడ్ పెంచుతున్న మాస్ రాజా!



టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న విషయం తెలిసిందే. రిజల్ట్ తో సంబంధం లేకుండా ఒక్క మూవీ తర్వాత మరొకటి లైన్ లో పెడుతున్నారు. కంటిన్యూ షూటింగ్స్ తో బిజీగా గడుపుతున్నారు. రీసెంట్ గా మిస్టర్ బచ్చన్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చినా, హిట్ ను అందుకోలేకపోయారు. ఇప్పుడు మాస్ జాతర మూవీతో మరికొద్ది రోజుల్లో సందడి చేయనున్నారు. భాను భోగవరపు దర్శకత్వంలో రూపొందుతున్న ఆ సినిమాతో అక్టోబర్ 31న థియేటర్స్ లోకి రానున్నారు. ఆ సినిమా సెట్స్ పై ఉండగానే.. నేను శైలజ, చిత్రలహరి వంటి హిట్ సినిమాలను డైరెక్ట్ చేసిన కిషోర్ తిరుమల దర్శకత్వంలో సినిమాను అనౌన్స్ చేశారు. రవితేజ కెరీర్ లో 76వ సినిమాగా వస్తున్న ఆ మూవీ షూటింగ్ ఇప్పుడు శరవేగంగా జరుగుతోంది. పర్ఫెక్ట్ యాక్షన్ కామెడీ ఎంటర్టైనర్ గా 76 ప్రాజెక్ట్ రూపొందుతోంది. 2026 సంక్రాంతికి రిలీజ్ చేసేందుకు ఇప్పటికే సన్నాహాలు చేస్తుండగా.. మేకర్స్ మూవీ షూటింగ్ ను పూర్తి చేస్తున్నారు. అది కూడా ఎలాంటి సౌండ్ లేకుండా కానిస్తున్నారు. స్పెయిన్ లో ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతుండగా.. మరికొద్ది రోజుల్లో ఆ షెడ్యూల్ కంప్లీట్ అవ్వనున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ షెడ్యూల్ తో సినిమా షూటింగ్ దాదాపు పూర్తయినట్లేనని టాక్. ఆ వెంటనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరపనున్నారు. మాస్ జాతర రిలీజ్ తర్వాత రవితేజ ప్రమోషన్స్ ను నవంబర్ లో మొదలుపెట్టనున్నారు.అలా మళ్లీ రవితేజ స్పీడ్ పెంచుతున్నారని సమాచారం. ఏదేమైనా 76 సంక్రాంతి రిలీజ్ టార్గెట్ గా అన్ని పనులను మేకర్స్ ప్లాన్ ప్రకారం చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. అదే సమయంలో సినిమా అవుట్ పుట్ బాగా వస్తుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. రవితేజ నుంచి మరో మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ మూవీ అని వినికిడి. ఇక సినిమా విషయానికొస్తే.. అత్యంత భారీ బడ్జెట్ తో సినిమాస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఆషిక రంగనాథ్ హీరోయిన్ గా నటిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే టైటిల్ ను ఇటీవల ఫిక్స్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. త్వరలో అధికారికంగా ప్రకటించబోతున్నట్లు కూడా తెలుస్తోంది.

# ఆయన రాకతో తుంబాడ్2 రేంజే మారిందిగా!

: భారతీయ సినీ చరిత్రలో కల్ట్ క్లాసిక్ గా నిలిచిన హార్రర్ ఫాంటసీ సినిమా తుంబాడ్ కు సీక్వెల్ రాబోతున్న విషయం తెలిసిందే. జానపద, మైథాలజీ, ఫాంటసీ, హార్రర్ అంశాల కలబోతగా ఓ కొత్త ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ తెరకెక్కిన తుంబాడ్ ప్రేక్షకుల్ని మాత్రమే కాకుండా విమర్శకులను కూడా మెప్పించింది. 2018లో రిలీజైన ఈ సినిమా మొదట్లో బాక్సాఫీస్ వద్ద ఫ్లాపైంది. కానీ తర్వాత నెమ్మదిగా ఆడియన్స్ నుంచి ఆదరణ పొందింది. మొదట్లో ఫ్లాపుగా నిలిచిన తుంబాడ్ రాహి అనిల్ బార్వే, ఆనంద్ గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో సోహుమ్ షా ప్రధాన పాత్రలో నటించడంతో పాటూ స్వయంగా అతనే తుంబాడ్ ను నిర్మించారు. 2018లో బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ గా నిలిచిన తుంబాడ్, 2024లో రీ రిలీజైనప్పుడు అదిరిపోయే కలెక్షన్లను అందుకుని రికార్డు సృష్టించింది. తుంబాడ్ కు వచ్చిన రెస్పాన్స్ ను చూసిన మేకర్స్ దానికి సీక్వెల్ ను తీయనున్నట్టు ఆల్రెడీ అనౌన్స్ చేయగా, తుంబాడ్2 పై ఇప్పుడో ఇంట్రెస్టింగ్ అప్డేట్ వినిపిస్తోంది.తుంబాడ్ కోసం పెన్ స్టూడియోస్ తో కలిసి.. తుంబాడ్2 కోసం సోహుమ్ షా, పెన్ స్టూడియోస్ అధినేత జయంతిలాల్ గడాతో చేతులు కలిపారు. గంగూబాయి కతియావాడి లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలను అందించిన పెన్ స్టూడియోస్ తో సోహుమ్ షా చేతులు కలపడంతో తుంబాడ్2 మరింత భారీ స్కేల్ తో రూపొందనుందని తెలుస్తోంది. ఈ మోస్ట్ అవెయిటెడ్ సీక్వెల్ లో ఫాంటసీ హార్రర్ ఎలిమెంట్స్ ను మరింత లోతుగా చూపించనున్నామని మేకర్స్ చెప్తున్నారు. ఐదు నిమిషాల్లోనే డీల్ క్లోజ్ పెన్ స్టూడియోస్ తో కలవడం




వల్ల తుంబాడ్2 స్థాయి మరింత పెరిగిందని చెప్తున్న సోహుమ్ షా, తాను చాలా ఏళ్లుగా జయంతిలాల్ గడా వర్క్ ను చూస్తున్నానని, తుంబాడ్2 గురించి డిస్కస్ చేయడానికి ఆయన్ని కలిసినప్పుడు కేవలం ఐదు నిమిషాల్లోనే ఆయన ఈ డీల్ ను క్లోజ్ చేశారని, తుంబాడ్ సినిమాను ఆయనెంతో ప్రశంసించారని, ఆయన ప్రేమ, ప్రశంసలు తుంబాడ్ కు మరింత విలువను పెంచాయని అన్నారు. ఇదిలా ఉంటే తుంబాడ్ సినిమాకు దర్శకత్వం వహించిన అనిల్ బార్వే, ఆనంద్ గాంధీ కాకుండా ఈ సీక్వెల్ కు ఆదేశ్ ప్రసాద్ దర్శకత్వం వహించనున్నారు. ఆదేశ్ ప్రసాద్ తుంబాడ్ మూవీకి కో డైరెక్టర్ గా వర్క్ చేశారు.




# జాన్వీ కపూర్ ఫ్యామిలీలో గొడవలు లేవు.. ఇదే సాక్ష్యం

తెలుగు ప్రేక్షకులకు మాత్రమే కాకుండా దేశ వ్యాప్తంగా ఉన్న సినీ అభిమానుల అభిమానం దక్కించుకున్న హీరోయిన్ శ్రీదేవి ఇప్పుడు లేకున్నా ఆమె వారసురాలు జాన్వీ కపూర్ ఆమె లేని లోటును భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తోంది. హిందీ సినిమా ఇండస్ట్రీలో కెరీర్‌ను ప్రారంభించిన ఈమె టాలీవుడ్‌లో దేవర సినిమాతో ఎంట్రీ ఇచ్చిన విషయం తెల్సిందే. దేవర సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో ఇప్పుడు పెద్ది సినిమాలో రామ్ చరణ్ కు జోడీగా నటిస్తున్న విషయం తెల్సిందే. ఎప్పుడూ ఏదో ఒక సినిమాతో లేదా ఇన్‌స్టాలో షేర్ చేసే అందమైన ఫోటోల కారణంగా వార్తల్లో ఉండే జాన్వీ ఈసారి ఫ్యామిలీ విషయం కారణంగా వార్తల్లో నిలిచింది. కపూర్ వారి ఫ్యామిలీలో విభేదాలు అంటూ జాతీయ మీడియాలోనూ ప్రముఖంగా వార్తలు రావడంతో పాటు, జాన్వీ కపూర్ స్పందన కోసం అంతా ఎదురు చూస్తున్నారు. కాస్త ఆలస్యంగా పుకార్లకు చెక్ పెట్టారు. అన్షులా కపూర్, రోషన్ థక్కర్‌ల వివాహ నిశ్చితార్థం జాన్వీ కపూర్ సవతి సోదరి అన్షులా కపూర్ వివాహ నిశ్చితార్థం ఇటీవల ముంబైలోని బోనీ కపూర్ నివాసంలో జరిగింది. అతి కొద్ది మంది అతిథులు హాజరు అయిన ఈ కార్యక్రమంకు మీడియా వారికి ఆహ్వానం లేదు. సోషల్ మీడియాలో అన్షులా కపూర్, రోహన్ థక్కర్‌ల వివాహ నిశ్చితార్థంకు సంబంధించిన ఫోటోలు వైరల్ అయ్యాయి. కానీ ఆ ఫోటోల్లో జాన్వీ కపూర్, ఖుషి కపూర్ కనిపించక పోవడంతో రచ్చ మొదలైంది. ఆ ఇద్దరు సోదరీమణులు ఆ నిశ్చితార్థంకు వెళ్లకుండా ఎక్కడకు వెళ్లారు అంటూ బాలీవుడ్ వర్గాల్లో ప్రచారం మొదలైంది. వీరిద్దరూ ఇండియాలో లేకపోవడం వల్లే కార్యక్రమంకు హాజరు కాలేదేమో అని కొందరు మొదట ప్రచారం చేశారు, ఆ తర్వాత జాన్వీ, ఖుషి ముంబైలోనే ఉండి వివాహ నిశ్చితార్థం కు వెళ్లలేదు అంటూ కొందరు సోషల్ మీడియాలో పోస్ట్‌లు చేశారు. అసలు విషయం ఏంటంటే అన్షులా నిశ్చితార్థం కు జాన్వీ, ఖుషి ఇద్దరూ వెళ్లారు. అన్షులాతో జాన్వీ కపూర్, ఖుషి కపూర్ ఫోటో వైరల్ సోషల్ మీడియాలో అన్షులా వివాహం గురించి రకరకాలుగా పుకార్లు షికార్లు చేస్తున్న నేపథ్యంలో ఖుషి కపూర్ నుంచి క్లారిటీ వచ్చింది. అన్షులా వివాహ నిశ్చితార్థంకు తాము ఇద్దరం కలిసి వెళ్లాము అంటూ స్వయంగా ఖుషి కపూర్ ఈ ఫోటోలను షేర్ చేయడం ద్వారా పుకార్లకు చెక్ పెట్టింది. శ్రీదేవి మరణించినప్పటి నుంచి అన్షులా, అర్జున్ కపూర్‌లతో జాన్వీ కపూర్, ఖుషి కపూర్ సన్నిహితంగా కొనసాగుతున్నారు. పలు పార్టీలకు వెళ్లడం మాత్రమే కాకుండా, ఇంట్లో కార్యక్రమాలను కలిసి సెలబ్రేట్ చేసుకుంటున్నారు. తండ్రి బోనీ కపూర్‌తో కలిసి రెగ్యులర్‌గా ఏదో ఒక కార్యక్రమంలో అంతా పాల్గొంటున్నారు. అయినా అన్షులా నిశ్చితార్థంకు జాన్వీ, ఖుషి వెళ్లకుండా ఎలా ఉంటారని ఈ ఫోటో చూసిన వారు కామెంట్ చేస్తున్నారు.



# అకీరా లాంచింగ్ అతడికీ ఛాన్స్!



మెగా వారసుడు అకీరా నందన్ లాంచింగ్ పై రెండేళ్ల కాలంగా చర్చ జరుగుతూనే ఉంది. కానీ అకీరా ఇంకా లాంచ్ అవ్వలేదు. అయితే చిత్ర పరిశ్రమలోనే ఎక్కువగా తిరుగుతున్నాడు. మెగా ఫ్యామిలీలో ఎక్కువగా కనిపి చండం...సినిమావాళ్లతో రిలేషన్స్ షిప్స్ వంటివి మెయింటెన్ చేస్తున్నాడు. మామ్ దగ్గరే ఎక్కువగా ఉండే అకీరా రీ రెండేళ్లగా ఎక్కువగా పవన్ కళ్యాణ్ తోనే ఉంటున్నాడు. సినిమా ఈవెంట్లకు హాజరవ్వడం... స్టార్ డైరెక్టర్లతో మాట మంతి వంటి ఫోటోలతో నెట్టింట వైరల్ అవుతున్నాడు. తనకిష్టమైనా గిటార్ ను కూడా పక్కనబెట్టినట్లే కనిపిస్తోంది.సంగీతమంటే ఇష్టపడే అకీరా ఈ మధ్య కాలంలో మీడియా కెమెరా ముందు అలా కనిపించడం లేదు. పక్కా హీరో కటౌట్ మాత్రమే హైలైట్ అవుతుంది. అకీరాఎంట్రీ విషయంలో బ్యాకెండ్ వర్క్ కూడా జరుగుతోంది. మరి 'ఓజీ' సక్సెస్ వేళ అకీరా బాధ్యతలు పీకే... సుజిత్ కి అప్పగించే అవకాశం ఉందా? అంటే అవుననే టాక్ బలంగా వినిపిస్తోంది. 'ఓజీ'ని పవన్ ఎంతగా ఇష్టపడి చేసారు అన్నది అతడి మాటల్లోనే బయట పడింది. సుజిత్ లాంటి డైరెక్టర్ ఉ ంటే రాజకీయాల్లోకి వచ్చే వాడిని కాదన్నారు? అంటే 'ఓజీ'ని పీకే ఎంత లైక్ చేసారు?ఓజీ2 లో అకీరా: ఆ తరహా కంటెంట్ ని ఎంతగా ఇష్ట పడుతున్నారు? అన్నది అద్దమవుతుంది. మరి ఇంత లైక్ చేసిన డైరెక్టర్ కే తనయుడిని లాంచింగ్ బాధ్యతలు అప్పగిస్తే సరి అనుకోవచ్చుగా? అవును ఇప్పుడిదే డిస్కషన్ మెగా ఫ్యామిలీలో కూడా జరిగిందని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 'ఓజీ 2' కూడా ఉంటుందని పవన్ –సుజిత్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ పవన్ ఆ ప్రాజెక్ట్ లోకి ఎంటర్ అవుతారా? లేదా? అన్నది చివరి వరకూ గానీ క్లారిటీ రాదు. ఛాన్స్ ఉందా? లేదా? పవన్ నిరణయాలు ఎప్పుడు ఎలా ఉ ంటాయో తెలియని నేపథ్యంలో ఈ సందేహం తలెత్తుంది. ఒకవేళ పవన్ కి వీలు కాని నేపథ్యంలో 'ఓజీ 2' లో అకీరా నందన్ లీడ్ రోల్ పోషించినా? ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని ప్రచారం మొదలైంది. ఎలాగూ సీక్వెల్ కాబట్టి హీరో మారినా? పెద్దగా ఇబ్బంది ఉండదు. ఎలాగూ పవన్ కుమారుడే కాబట్టి అభిమానులు కూడా ఎలాంటి అడ్డు చెప్పరు. అప్పుడు పవన్ కంటే ఎక్కువ బజ్ అకీరా ఎంట్రీతో నే సాధ్య మవుతుంది. ప్రేక్షకులకు అకీరా ఎంట్రీ ఓ థ్రిల్లింగ్ లా అనిపిస్తుంది. మరి అందుకు ఆస్కారం ఉందా? లేదా? అన్నది భవిష్యత్ ప్రణాళికను బట్టి తేలుతుంది.

# చూపులతోనే హృదయాలు దోచుకుంటున్న అనుపమ!

అనుపమ పరమేశ్వరన్ ఈ మధ్యకాలంలో ఏం చేసినా అది సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గానే నిలుస్తోంది. టిల్లు స్క్వేర్ మూవీతో తన రూట్ మార్చిన ఈ ముద్దుగుమ్మ వరుస ఫోటోషూట్స్, వరుస సినిమాలతో ఊపు మీద ఉంది.అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ తాజాగా తన ఇన్స్టా ఫోటోలతో మరోసారి స్పెషల్ మీడియాలో హైలెట్ గా నిలిచింది. తాజాగా ఎల్లో కలర్ క్రాప్ టాప్ లో ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇందులో గోల్డెన్ కలర్ టాప్ ఎల్లో కలర్ బాటమ్ తో ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. స్లీవ్ లెస్ గోల్డెన్ కలర్ టాప్ లో తళుక్కుమని మెరిసిపోతుంది.. అంతేకాదు చెవులకు పెద్ద చెవి



దుద్దులను పెట్టి తన లుక్ లో చెవి దుద్దులనే హైలెట్ చేసింది. రింగుల జుట్టుతో మత్తెక్కించే కళ్ళతో ఉన్న ఈ ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ఈ హాట్ ఫోటోలను చూస్తే ఎవరైనా సరే అనుపమ అందానికి ఫిదా అవ్వాల్సిందే. అలా ఫోటోలతో కుర్రకారు గుండెల్లో మంట పెట్టిన అనుపమ పరమేశ్వరన్ ఇలాంటి ఫోటోల వల్లే సోషల్ మీడియాలో మరింత ఫేమస్ అవుతుంది. ముఖ్యంగా ఈ హీరోయిన్ ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో సాంప్రదాయమైన లుక్ తో అందరినీ కట్టిపడేసింది. కానీ రాను రాను అందరిలాగే ఈ హీరోయిన్ కూడా తయారైంది అనేలా కొన్ని విమర్శలు ఎదుర్కొంది. ఎందుకంటే సినిమాల్లోకి వచ్చినా కొత్తలో అనుపమ పరమేశ్వరన్ ఒక్క సినిమాలో కూడా బోల్డ్ పాత్రలో నటించలేదు. పొట్టి బట్టలు వేసుకోలేదు. కానీ రౌడీ బాయ్స్ సినిమాతో రూట్ మార్చేసింది. ఈ సినిమాలో కాస్త బోల్డ్ గా నటించడంతోపాటు రొమాంటిక్ సన్నివేశాల్లో రెచ్చిపోయి నటించింది. దాంతో ఈ హీరోయిన్ ని ఇలాంటి పాత్రలో కూడా తీసుకోవచ్చని దర్శక నిర్మాతలకు ఓ క్లారిటీ వచ్చింది. డీజే టిల్లు సినిమాకి సీక్వెల్ గా వచ్చిన టిల్లు స్క్వేర్ సినిమాలో మాత్రం పూర్తి బోల్డ్ గా కనిపించింది. పొట్టి పొట్టి బట్టలు వేయడంతో పాటు లిప్ లాక్ లతో రెచ్చిపోయి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఎందుకంటే అప్పటివరకు ఈ హీరోయిన్ ని అభిమానించిన అభిమానులు కూడా ఇదేంటి ఈ హీరోయిన్ ఇలా మారిపోయింది అని నోరెళ్లబెట్టి టిల్లు స్క్వేర్ సినిమాలో ఆమె పర్ఫామెన్స్ ను చూసి షాక్ అయిపోయారు.

# జోరుగా అక్రమ రవాణా

## అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపణలు



నందికొట్కూరు అక్టోబర్ 04:-నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలోని మండలాల్లో రేషన్ బియ్యం అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నదని ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జూపాడు బంగ్లా మండలంలోని మండ్లేనీ, నందికొట్కూరు పట్టణంలో సాయిబాబా పేట,ఆత్మకూరు రోడ్డులోని శేష శేయన రెడ్డి నగర్,కర్నూలు రోడ్డు లోని. బైరెడ్డి నగర్,కాలనీ లతో పాటు కొన్ని గ్రామాలలో బియ్యం నిల్వ కేంద్రాలను పెట్టుకొని ఆటోలు,మినీ వ్యాన్‌లు,బొలేరో వాహనాల్లో నింపి,కర్నూలు,కర్ణాటక, తెలంగాణ,తదితర ప్రాంతాలకు తరలిస్తూ వ్యాపారులు లక్షల్లో అక్రమార్జన చేస్తున్నారు.అక్రమ బియ్యం వ్యాపారంపై గతంలో అధికారులకు వామపక్ష నాయకులు వినతిపత్రాలు అందించినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.రేషన్ బియ్యం అక్రమ దందాపై పోలీసు,రెవెన్యూ, పౌరసరఫరా అధికారులకు తెలిసినా చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.పేద,మధ్య తరగతి వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత కార్డులు జారీ చేసి వారికి ఆసరాగా ఉండేందుకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నది. తొలుత రూ.2కిలో బియ్యం పంపిణీ చేసిన ప్రభుత్వం, ఆ తర్వాత కరోనా కష్టకాలం నుంచి రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు పూర్తి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నది. పేదల ఆకలి తీర్చాలనే ఆశయంతో పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. సివిల్ సైప్లె శాఖలో ఎన్ని చర్యలు తీసుకుంటున్నా రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోలేకపోతున్నదన్న ఆరోపణలు ఉన్నాయి. రూ 10 లకు కొని ?రూ.20 లకు అమ్మి..రేషన్ బియ్యం దందాలో లబ్ధిదారుల నుంచే ప్రాథమికంగా తప్పుడు మార్గం ప్రారంభమవుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. సన్నబియ్యం తినడానికి అలవాటు పడ్డ రేషన్‌కార్డుదారులు తమకు వస్తున్న ఉచిత రేషన్ బియ్యాన్ని బియ్యం వ్యాపారులకు విక్రయిస్తున్నారు.వ్యాపారి దళారులు ప్రతి ఇంటికీ తిరిగి రూ.10కి కొనుగోలు చేసి రూ.20కి విక్రవిస్తూ కర్నూలు, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాలకు రాత్రి పూట రవాణా చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో రేషన్ దుకాణాల ఎదుట లబ్ధిదారుల నుంచి నేరుగా కొనుగోలు చేసి తరలిస్తున్నారంటే ఈ దందా ఎలా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ప్రతి నెలా రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు బియ్యం ఇవ్వడం ప్రారంభమైనప్పటి నుంచి దందా మొదలవుతున్నది. సంబంధిత అధికారులు బియ్యం దందాపై నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.




# ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

మెదటిపేజీ తరువాయి...

స్కాలర్ షిప్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్‌లు పొందారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బ్జడెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. ఞాష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు. దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దు కునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

# మారువేషంలో వెళ్లి మడకశిర ఎమ్మెల్యే మడతెట్టేశారు!



శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చేసిన పని ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఒక సామాన్యమైన రోగిలా మారువేషంలో ఆసుపత్రికి వచ్చి అక్కడి రోగుల సమస్యలను తెలుసుకున్న రాజు, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల, సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు. మారువేషంలో ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళిన మడకశిర ఎమ్మెల్యే నేడు మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో తలకు క్యాప్ పెట్టుకొని, మాస్క్ ధరించి, చేతిలో ఒక పాత మొబైల్ ఫోన్ తీసుకుని మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిగేటు వద్ద నుండి నేరుగా ఆసుపత్రి లోపలికి వెళ్లి వార్డులు, ఓ పి డి రూములు, మందుల డిస్పెన్సరీల వద్ద ఏం జరుగుతుందో జాగ్రత్తగా గమనించారు. మారువేషంలో ఉన్న ఆయనను ఎవరు గుర్తించకపోవడంతో అక్కడ ఏం జరుగుతుందో ఆయనకు క్లియర్ గా తెలుసుకోగలిగారు. ఆస్పత్రి పనితీరును, రోగుల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రులలో డాక్టర్లు సమయానికి వస్తున్నారా? సరిగ్గా ఇస్తున్నారా? డాక్టర్ల కోసం ఎంతసేపు ఎదురు చూడాల్సి వస్తుంది? వంటి అనేక ప్రశ్నలు వారిని అడిగి తెలుసుకున్నారు. కొందరు డాక్టర్ల పనితీరు పైన అసహనం వ్యక్తం చేస్తే, మరికొందరు ఔషధాల డిస్పెన్సరీ లలో మందులు స్టాక్ లో లేవని చెబుతున్నారని ఎమ్మెల్యేకు చెప్పారు. మాస్క్ తొలగించిన ఎమ్మెల్యేను చూసి రోగులు ఆశ్చర్యం ఒక వృద్ధుడయితే స్కానింగ్ కోసం రోజంతా వేచి ఉండాల్సి వస్తుందని, ఇక ఆసుపత్రిలో పడకలు కూడా తక్కువగా ఉండటం వల్ల ఇబ్బందులు పడుతున్నామని వారు చెప్పారు. ఇక ఈ సమస్యలన్నింటిని స్వయంగా రాసుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఆపై తన మాస్క్ ను తొలగించి అక్కడ ఉన్న రోగులకు కనిపించారు. దీంతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును గుర్తించిన రోగులు అందరూ ఆశ్చర్యానికి గురయ్యారుట ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు శుభవార్త.. ఆ కేంద్ర పథకంతో అభివృద్ధికి చంద్రబాబు ప్లాన్! ఆస్పత్రి వైద్యులను, సిబ్బందిని ఎమ్మెల్యే ఏమన్నారంటే ఎమ్మెల్యే ఇలా మారువేషంలో వచ్చి సమస్యలు తెలుసుకోవడం చాలా గొప్ప విషయమని దీనిపైన స్థానికులు మాట్లాడుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజు డ్యూటీ డాక్టర్లు, నర్సులు, అక్కడ ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడి సమయపాలన పాటించాలని, రోగులకు సకాలంలో చికిత్సలు అందించాలని వారి బాధ్యతను గుర్తు చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ తో మందుల స్టాక్ లేకపోవడం పైన, సిబ్బంది పనితీరు పైన లోపాలను ప్రశ్నించారు. ఇక మడకశిర ఎమ్మెల్యే మారువేషంతో ఆసుపత్రిలో అలసత్వం ప్రదర్శిస్తున్న వారందరికీ తన చర్యతో ఒక హెచ్చరికను జారీ చేసి మడతెట్టేశారు.

# కరూర్ ఘటనే అవకాశంగా బీజేపీ ఎన్నికల వ్యూహం.. టీవీకేకి కీలక హామీ..?

న్యూఢిల్లీ: కరూర్ తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. గతనెల 27న కరూర్‌లో టీవీకే చీఫ్, ప్రముఖ నటుడు విజయ్ నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోగా.. అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటన వెనుక కుట్ర కోణం ఉందని టీవీకే ఆరోపిస్తోంది. అయితే, అధికార డీఎంకే మాత్రం విజయ్‌నే నిందిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ తొక్కిసలాట ఘటనను పలు రాజకీయ పార్టీలు 2026 అసెంబ్లీ ఎన్నికలకు ఓ అవకాశంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నాయి.తొక్కిసలాట ఘటనతో తమిళ రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. ఈ ఘటనను ఓ అవకాశంగా మార్చుకునేందుకు ప్రధాన పార్టీలు పావులు కదుపుతున్నాయి. ఇందులో భాగంగానే విజయ్ పార్టీతో బీజేపీ నేతలు సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారం చేపట్టాలని భావిస్తున్న కాషాయ పార్టీకి ఈ ఘటన ఓ అవకాశంగా మారినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తన అవకాశాలను మెరుగుపరుచుకునేందుకు విజయ్ ఫ్యాన్ బేస్‌ను ఉపయోగించుకోవాలని బీజేపీ నేతలు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం తొక్కిసలాట ఘటనతో విమర్శలు ఎదుర్కొంటున్న విజయ్‌కి అండగా నిలబడినట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. విజయ్‌ని డీఎంకే లక్ష్యంగా చేసుకుందని బీజేపీ వర్గాలు టీవీకే నాయకులతో అన్నట్లు సమాచారం. విజయ్ ఒంటరి కాదని అండగా ఉంటామని కూడా హామీ ఇచ్చినట్లు టాక్. తొక్కిసలాట ఘటనలో డీఎంకేనే ఇరుకున పెట్టాలని టీవీకేకి కమలం పార్టీ నేతలు సూచించినట్లు సమాచారం. అంతేకాదు, తొక్కిసలాట సంక్షోభం నుంచి బయటపడేందుకు ఓపికగా ముందుకు వెళ్లాలని కూడా సూచించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే, రాష్ట్రంలో ఏఐఏడీఎంకేతో పొత్తులో ఉన్న బీజేపీ ఆ పొత్తు దెబ్బతినకుండా జాగ్రత్తగా ముందుకు వెళ్తోంది. బీజేపీతోపాటూ కాంగ్రెస్ కూడా టీవీకేని సంప్రదించినట్లు తెలిసింది. డీఎంకే, ఏఐఏడీఎంకే ఆధిపత్యం వహిస్తున్న తమిళ రాజకీయాల్లో తమ ముద్ర వేసుకునేందుకు జాతీయ పార్టీలు కరూర్ ఘటనను ఓ అవకాశంగా భావిస్తున్నాయనడానికి ఇది నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక వచ్చే ఎన్నికల్లో టీవీకే ఒంటరిగానే పోటీ చేస్తుందని విజయ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, తాజా పరిస్థితుల్లో ఆయన తన వ్యూహాలు మార్చుకునే అవకాశం లేకపోలేదు.



# ఉచిత బస్సు నడవాలంటే..!

## సర్కార్ కు తేల్చేసిన ఆర్టీసీ యూనియన్..!



ఏపీలో కూటమి సర్కార్ సూపర్ సిక్స్ హామీ అయిన మహిళలకు ఉచిత బస్సు పథకం స్త్రీశక్తిని ఈ ఏడాది ఆగస్టు 15న ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించింది. ఎప్పటికప్పుడు ఈ పథకానికి లభిస్తున్న ఆదరణపై ప్రభుత్వం గణాంకాలు కూడా విడుదల చేస్తోంది. గతంతో పోలిస్తే మహిళల ప్రయాణాలు రెట్టింపు అయ్యాయని చెబుతోంది. అయితే ఈ పరిస్థితి మున్ముందు కొనసాగాలంటే తీసుకోవాల్సిన చర్యల్ని మాత్రం తీసుకోవడం లేదని ఆర్టీసీ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ంశ్రీబనీ ఖీవజీట ఉచిత బస్సు ఎక్కే మహిళలకు చంద్రబాబు కీలక సూచన..! స్త్రీశక్తి పథకం భవిష్యత్ లో ఇంకా విజయవంతమై ప్రభుత్వానికి మంచి పేరు తేవాలంటే ఇప్పుడు బస్సులు సంఖ్య సరిపోవడం లేదని, కాబట్టి వెంటనే 3 వేల ఆర్టీసి బస్సులు కొనుగోలు చేయాలని ఆర్టీసీ ఉద్యోగ సంఘం ఈయూ నేతలు కోరారు. అలాగే సిబ్బంది కొరతతో ప్రతిరోజు సిబ్బంది డబుల్ డ్యూటీలు చేయాల్సివస్తున్నందున అన్నికేటగిరీల్లో సుమారు 10 వేల మంది సిబ్బంది నియామకాలు చేయకపోతే వచ్చే వేసవి నాటికి చాలా మంది కండక్టర్లు డ్రైవర్లు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. మరోవైపు ప్రభుత్వం నుండి ఈ మేరకు అనుమతులు ఇప్పించేలా చూడాలని రవాణామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి ఉద్యోగ సంఘం నేతలు కోరారు. అలాగే ప్రభుత్వ పరిశీలనలో ఉన్న ఆర్టీసిలో పదవీవిరమణ చేసిన ఉద్యోగుల ఆర్ఈఎంఎస్ స్కీమ్ కు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అలాగే ప్రస్తుతం విధులలో ఉన్న ఉద్యోగులకు సంబంధించి 10 గ్రీవెన్సులు ఉన్నాయని వాటన్నింటిని పరిష్కరించేలా చూడాలని విజ్ఞప్తి చేసారు. ఏపీలో ఆటో డ్రైవర్లకు మరో గుడ్ న్యూస్..! చంద్రబాబు కీలక ప్రకటన..! అలాగే స్త్రీ శక్తి పథకం రాయితీ డబ్బులు ప్రతినెలా ప్రభుత్వం ఆర్టీసికీ చెల్లించేలా చూడాలని రవాణామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కోరారు. ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ నెలాఖరు వరకు ఇవ్వాల్సిన స్త్రీ శక్తి రాయితీ డబ్బులు సుమారు రూ. 360 కోట్లు వెంటనే ఆర్టీసికీ చెల్లించేలా చూడాలని కోరారు. లేదంటే బస్సుల నిర్వాహణ కష్టమవుతుందన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించాలన్నారు.

# రేవంత్ రెడ్డి పక్కా దొంగనే.. నిప్పులు చెరిగిన హైడ్రా బాధితురాలు

హైదరాబాద్ : హైదరాబాద్ వాసులకు హైడ్రా కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా.. అర్ధరాత్రి వేళ బస్తీలపై హైడ్రా బుల్డోజర్లు విరుచుకుపడుతున్నాయి. నిరుపేదల గుడిసెలను, రేకుల ఇండ్లను నేలమట్టం చేస్తూ.. వారి కడుపును కొడుతున్నారు హైడ్రా అధికారులు. మొన్న బతుకమ్మ పండుగ మొదటి రోజే గాజుల రామారంలో కూల్చివేతలు చేపట్టి పేదలకు నిలువ నీడ లేకుండా చేసిన హైడ్రా సిబ్బంది.. నేడు దసరా పండుగ తెల్లారే కొండాపూర్‌లో నిరుపేదలకు చెందిన పలు నిర్మాణాలను తొలగించారు.కొండాపూర్‌లోని బిక్షపతి నగర్‌లో ఉన్న ప్రభుత్వ స్థలంలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. శనివారం తెల్లవారుజామునే బుల్డోజర్లు, ప్రొక్లైనర్లతో వచ్చిన అధికారులు భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు సీఎం రేవంత్ రెడ్డితో పాటు హైడ్రా అధికారులపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి దొంగ కాబట్టే చీకట్ల వచ్చి ఇండ్లు కూలగొట్టిండు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరా గాంధీ ఇచ్చిన భూములు కాంగ్రెస్ ప్రభుత్వమే లాక్కుంటుంది. రేవంత్ రెడ్డి పక్కా దొంగ కాబట్టే.. తెల్లవారుజామున 4 గంటలకు మా ఇండ్లపైకి హైడ్రా బుల్డోజర్లను పంపించాడని ధ్వజమెత్తారు.చివరకు రేవంత్ రెడ్డి మెడలో చెప్పుల దండలు వేస్తాము అని మహిళలు మండిపడ్డారు. ఈ భూమి అప్పట్లో ఫ్యామిలీ ప్లానింగ్ చేసుకుంటే ఇందిరా గాంధీ ఇచ్చింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి లాక్కుంటున్నాడు అని మహిళలు కన్నీరు పెట్టుకున్నారు.



# పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్..

## గులాబీ గూటికి హస్తం నేతలు

హైదరాబాద్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. రేవంత్ పరిపాలన నచ్చక సొంత పార్టీ నేతలు విసిగిపోతున్నారు. ఈ క్రమంలో పలవురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు.తాజాగా పాలకుర్తి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తార హస్తం పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం ఆమె గులాబీ కండువా కప్పుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో తార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆమెకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓయూ నేత పృథ్వీ రెడ్డి కూడా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరితో పాటు దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామం నుండి 120 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఝాన్సీ రెడ్డి తీరు వల్లే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశామని నేతలు పేర్కొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల పై ప్రభుత్వం మొండి వైఖరీ వీడాలి

ఇల్లెందు : ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలివేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్లు గత 23 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెపై ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తుందని జేఏసీ నాయకులు అబ్దుల్ నబీ అన్నారు. ఇల్లెందు పట్టణ, మండల పరిధిలో ఉన్న బాలికల, బాలుర ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లలలో పనిచేస్తున్న డైలివేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్లు శనివారం సమ్మెను తిరిగి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, జేఏసీ నాయకులు లక్ష్మణ్, లక్ష్మీనారాయణ రామకళా ,మంగలు రొంపెడు బాలికల ఆశ్రమ పాఠశాల వద్ద సమ్మె శిబిరాన్ని ప్రారంభించారు.

# ఎయిడ్స్ మరియు డ్రగ్స్ పై అవగాహన



నందికొట్కూరు అక్టోబర్ 04:-నందికొట్కూరు మండలం దామగట్ల,బ్రాహ్మణ కొట్కూరు, బొల్లవరం,నందికొట్కూరులో యువతా మేలుకో - జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ మరియు ఎయిడ్స్ నియంత్రణ,నివారణా విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్స్ మరియు డ్రగ్స్ పై అవగాహన కోసము నంద్యాల జిల్లాకు చేరుకున్న సమగ్ర ఆరోగ్య ప్రచార రథాన్ని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ శారదా బాయి ప్రారంభించారు. ఈ సంధర్భంగా డాక్టర్ శారదా బాయి మాట్లాడుతూ" యువతలో మేలుకో - అవగాహన పెంచుకో"అనే నినాదము తో ఎల్.ఈ.డీ స్క్రీన్ ద్వారా హెచ్.ఐ.వి డ డ్రగ్స్ పట్ల,సుఖ వ్యాదులు, పునరుత్పత్తి భాగాల వ్యాదులు,చికిత్స విధానాలు, హేచ్.ఐ.వి పరీక్షలు,ఏ.ఆర్.టి మందులు మరియు రక్తదానం పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగించడము ప్రచార రథము యొక్క ముఖ్య ఉద్యేశము అని తేలిపినారు. అలాగే ఏ.పి.సాక్స్ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ అలీ హైదర్ మాట్లాడుతూ రాష్ట్రా అధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో ఏ పి సాక్స్ ఆధ్వర్యములో పనిచేస్తున్న స్వచంద సమస్థలు ద్వారా హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నంద్యాల జిల్లాలో 15 రోజులు ఈ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తేలిపినారు. ఈ రోజు-దామగట్ల,బ్రహ్మనకొట్కూరు,బొల్లవరం,నందికొట్కూరు ప్రచారం కార్యాక్రమము నిర్వహించినారు. ఈ కార్యక్రమములో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ప్రతినిధి బుజ్జమ్మ,కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టీచర్స్ సాలమ్మ, సరిత,లలిత కుమారి,సరోజ దేవి,పి ఎం కే రెడ్డి విద్యార్థులు మరియు ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# మహిళా మృతదేహం లభ్యం



నందికొట్కూరు అక్టోబర్ 04:-పగిడ్యాల మండలం ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసీ కెనాల్ లో గుర్తుతెలియని మహిళ మృతదేహం శనివారం లభ్యమైంది. మహిళా వయసు సుమారు 40-50 ఏళ్లు ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఎరుపు కలర్ జాకెట్, నల్లటి పూసల తాడు కలిగి ఉందని తెలిపారు. ఎవరైనా గుర్తిస్తే ముచ్చుమర్రి ఎస్సై 9121101188, నందికొట్కూరు రూరల్ సీఐ 9121101186 నెంబర్లకు సమాచారం ఇవ్వగలరని పోలీసులు మీడియా ద్వారా పేర్కొన్నారు.

# సంక్షేమ పథకాలపై ఎక్కడైనా చర్చకు సిద్ధం

## వైకాపా తీరులో వెనకబడ్డ రాష్ట్రం

## బనగానిపల్లెలో ఆటోడ్రైవర్ల సేవలో పాల్గొన్న మంత్రి

నంద్యాల,అక్టోబర్4(ఆర్ఎన్ఎ): సంక్షేమ పథకాలకు సంబంధించి వైసీపీ నేతలతో చర్చకు ఎక్కడైనా సిద్ధమేనని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సవాల్ చేశారు. గత 5 ఏళ్లలో రాజధాని లేని రాష్ట్రంగా వైసీపీ చేస్తే.. నేడు అమరావతిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. యావత్ దేశం అమరావతి అభివృద్ధి వైపు చూసే పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. బనగానపల్లెలో ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# చలో విజయవాడ లో అక్టోబర్ 9న

నందికొట్కూరు అక్టోబర్ 04:-నందికొట్కూర్ మిడుతూరు రోడ్డులోని దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నందికొట్కూరు నియోజకవర్గం మాల మహానాడు తాలూకా అధ్యక్షులు పబ్బతి శివప్రసాద్ ఆధ్వర్యంలో,మాన్యశ్రీ కాన్సీరామ్ వర్ధంతి సందర్భంగా....చలో విజయవాడ లో అక్టోబర్ 9న తలపెట్టినటువంటి నిరసన ధర్నాకు తరలిరావాలని. పిలుపుమేరకు.ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం క్రైస్తవ మైనార్టీల,కర్తవ్యం,రాజ్యాంగం లౌకిక సౌమ్యవాదం పదాలను తొలగించరాదు అని కుల సంఘాలు మరియు ప్రజా సంఘాలు పాల్గొని అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించరు.ముఖ్య అతిథులుగా మాలమహానాడు రాష్ట్ర నాయకులు కడియం సాంబశివుడు అత్యున్నత రాజ్యాంగంలో ప్రముఖమైనది ప్రసిద్ధి చెందిన భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుంది అని భారత రాజ్యాంగం యొక్క మౌలిక స్వభావాన్ని ప్రతిబింబించే లౌకికత్వం-ఆర్ఎస్ఎస్ బిజెపి చేస్తున్నాయి.ఈ రెండు




పదాలు సనాతన ధర్మానికి స్ఫూర్తిగా కృతజ్ఞతలు ఉన్నందున రాజ్యాంగం నుండి తొలగిస్తామని బహిరంగంగా ప్రకటించినాయి 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ పీఠికలో చోటు చేసుకున్న ఈ పదాలనుఆర్ఎస్ఎస్ బిజెపి దృఢ నిశ్చయంతో ఉందన్నారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు నాగేశ్వరావు, మాట్లాడుతూ జనాభా దామాషాగా లేని బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధంగా ఈ డబ్ల్యూ రిజర్వేషన్లు రాజ్యాంగ సవరణ ద్వారా 10 శాతం అగ్రకులాలకు ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వ రిజర్వేషన్, ఆర్ఎస్ఎస్,బిజెపి హిందువులైన బీసీలకు జనాభా ప్రాతిపదికగా 52 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి - సశే మీరా ఒప్పుకోవడం లేదు ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లను 50% దాటకుండానే సుప్రీంకోర్టు తీర్పును సాకుగా మార్చకుండా ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ఇవ్వడానికి రాజ్యాంగాన్ని మార్చారన్నారు.అదేవిధంగానెల్లూరు జిల్లా చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి కావాలని పెట్రోల్ పోసి తగలబెట్టిన దుండగులను ఎవరైతే ఉన్నారో వాళ్ళని వెంటనే అరెస్టు చేసి అలాగే ఆ అంబేద్కర్ విగ్రహం స్థానంలో కొత్త విగ్రహాలుఏర్పాటు చేయాలని కోరారు.లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని మాల మహానాడు నందికొట్కూరు తాలూకా అధ్యక్షులు శివప్రసాద్ హెచ్చరించారు. అలాగే ఈ సందర్భంగా కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు అబ్రహం,మాల మహానాడు తాలుక ఉపాధ్యక్షులు పుల్లన్న,తాలుక నాయకులు పాలమరి నాగరాజు,ఆరే రాజు,అయ్యన్న,కొత్త పల్లెశంకర్,క్రిస్టియన్ జేపీసీ అధ్యక్షులు ఏసేపు,ఏఐఎఫ్టి స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యదర్శి,డక్క కుమార్,సిపిఐ ఎంఎల్ నాయకులు నరసింహులు,సిపిఎం నాయకులు ఉస్మాన్, వెంకటేశ్వర్లు,బీసీ సంఘం నాయకులు సుబ్బయ్య. తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం దసరా కానుక



నందికొట్కూర్ అక్టోబర్ 04:- రాష్ట్ర ప్రభుత్వంరాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం ఆటో డ్రైవర్ల సేవా పథకం కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరు పట్టణం జమ్మి చెట్టు నుండి భారీ ఆటో ర్యాలీ నిర్వహించి చామండి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవలో'పథకానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిందన్నారు.సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం సిద్ధమైంద న్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని దసరా కానుకగా అక్టోబర్ 4 న అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు రూ.435 కోట్లు ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసింది అన్నారు.తెలుగుదేశం ఎల్లప్పుడు కార్మికుల పక్షాన ఉండేది కూటమి ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అసంఘటిత రంగంలో ఉన్న ఆటో కార్మికుల కోసం కూటమి ప్రభుత్వం నిర్ణయం కార్మికుల కుటుటంబాల్లో ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది అన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాలంటే భయం.గుంతల రోడ్లు,పోలీసు కేసులు ఒకవైపు...వైసీపీ నేతల బెదిరింపులు,దౌర్జన్యాలతో ఆటో డ్రైవర్లు పడరాని పాట్లు పడ్డారు.అనేక ఇబ్బందులకు గురయ్యారు అన్నారు.గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు మాత్రమే అందజేస్తే...కూటమి ప్రభుత్వం రూ.15 వేలు అందజేస్తోందన్నారు.జగన్ రూ.260 కోట్లు ఖర్చు చేస్తే...కూటమి ప్రభుత్వం రూ.435 కోట్లు ఖర్చు చేస్తుంది. ఇప్పటికే రూ.1400 కోట్లు ఖర్చు చేసి గుంతల రహదారులకు మరమ్మత్తులు పూర్తి చేశాంమన్నారు.ఆటో డ్రైవర్లు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నారు.వారికి ఆర్థిక చేయూత ఇవ్వాలనే సంకల్పంతో కూటం ప్రభుత్వం గౌవర భృతి అందజేస్తుంది అన్నారు.అనంతరం:1697 మంది ఆటో డ్రైవర్ నందికొట్కూరు నియోజకవర్గం లబ్ధిదారులకు ఆర్థిక సహాయంతో చేతుల మీదుగా అందించారు 2,54,55,000 మెగా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తుకూరులో ఆటోలతో ర్యాలీ

## డ్రైవర్లకు చెక్కులు అందచేసిన సోమిరెడ్డి



నెల్లూరు,అక్టోబర్4: నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలం ఏపీ జెన్కో రోడ్డు సెంటర్ నుంచి ముత్తుకూరు వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఆపై ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లకు చెక్కును అందజేశారు ఎమ్మెల్యే. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సక్సెస్ చేసిందని అన్నారు. ఆటో డ్రైవర్ల కొరకు ప్రత్యేకంగా ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 2,651 లబ్దిదారులకు 3.97 కోట్లు అందించడం జరిగిందన్నారు. వైసీపీ హయాంతో పోలిస్తే పెరిగిన లబ్దిదారులు జిల్లాలో 18902 మందికి రూ.28.35 కోట్ల లబ్ది చేకూరిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో కొంత ఆదాయం కోల్పోయిన ఆటోడ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. వైసీపీ పాలనలో కేవలం రూ.10 వేలు చొప్పున 16596 మందికి వాహనమిత్ర పథకం అమలు చేశారన్నారు. అప్పట్లో కేవలం రూ.16.51 కోట్లు అందించగా, ఇప్పుడు రూ.28.35 కోట్లు అందించడం జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు జిల్లాలోని ఎస్‌బీఎస్ కళ్యాణమండపంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించారు. జిల్లాలో 17,406 మంది ఆటోలు, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు రూ.26.10 కోట్లు పంపిణీ జరిగిందని మంత్రి ఆనం వెల్లడించారు.

# అన్నదాన కార్యక్రమం వద్ద ప్రమాదం

## మరుగుతున్న గంజి పడి చిన్నారులకు గాయాలు

## హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు




విశాఖపట్టణం,అక్టోబర్4: అన్నదాన కార్యక్రమంలో విషాదం చోటుచేసుకుంది. మరుగుతున్న గంజి మీద పడి 16 మంది చిన్నారులతో సహా మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన విశాఖలోని జాలరిపేట పిల్లా అప్పమ్మయ్య సంఘం వద్ద చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలావున్నాయి. శనివారం దుర్గాదేవి మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమానికి పెద్ద ఎత్తున చిన్నారులు, మహిళలు వచ్చారు. ఈ నేపథ్యంలోనే వంట చేస్తున్న ప్రాంతంలో ప్రమాదం చోటుచేసుకుంది. మరుగుతున్న గంజి 16 మంది చిన్నారులు, మహిళలపై పడింది. ఆ నొప్పి తట్టుకోలేక వారంతా విలవిల్లాడారు. గట్టిగా కేకలు పెట్టారు. అక్కడ ఉన్న వారు వెంటనే గాయపడ్డ వారిని విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పందించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ వాణితో ఫోన్‌లో మాట్లాడారు. ఇక, గాయపడ్డ వారిలో ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకున్నారు. మిగిలిన వారికి ప్రాథమిక చికిత్స అందించి ఇంటికి పంపించాలని వైద్యులు నిర్ణయించారు. ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర గాయపడ్డ చిన్నారులను విశాఖ కేజీహెచ్‌కు వెళ్లి పరామర్శించారు.

# భాగ్‌సవారితో ముగిసిని బ్రహ్మోత్సవ వేడుక

## ఏటా మరుసటి రోజు నిర్వహించడం ఆనవాయితీ



తిరుమల,అక్టోబర్4: శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తిరుమలలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా పూర్తయ్యాయి. ఈ క్రమంలో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన భాగ్ సవారి ఉత్సవం శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన మరుసటిరోజు 'భాగ్‌సవారి' ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీఅనంతాళ్వారుల భక్తిని పరీక్షించడానికి శ్రీదేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలు కోస్తున్న అమ్మవారిని అనంతాళ్వారువారు అశ్వత్థ వృక్షానికి బంధిస్తాడు. అయితే స్వామివారిని పట్టుకోబోగా అప్రదక్షణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రేవేశించి మాయమైపోతారు. అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరీక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామివారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు. వెంటనే అమ్మవారిని బంధీనుండి విముక్తురాలుని చేసి, పూల బుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామివారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తునియొక్క భక్తికి మెచ్చి స్వామివారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాల మరునాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయంలోనికి ప్రవేశిస్తానని అభయ మిచ్చాడు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ 'భాగ్‌సవారి' ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. స్వామివారు సాయంత్రం 4 గంటలకు వైభవోత్సవ మండపం నుండి బయలుదేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయంలోనికి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. అంతకుముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్‌సవారి ఉత్సవం సందర్భంగా నాళాయరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఇతర ఆలయ అధికారులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కార్మిక పక్షపాతి

## ఆటోల డ్రైవర్ల పథకం ప్రారంభంలో మంత్రి అనగాని

తిరుపతి,అక్టోబర్4: తిరుపతి నగరంలో 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. ఆటో డ్రైవర్ సేవలో పథకంతో చంద్రబాబు ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని మరోసారి రుజువైందని మంత్రి అనగాని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 2.90 లక్షల మంది డ్రైవర్లకు రూ.435 కోట్ల అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వాహనమిత్ర పేరుతో కేవలం పదివేలు మాత్రమే ఇచ్చిందన్నారు. కానీ.. కూటమి ప్రభుత్వం రూ.15,000 ఆర్థిక సాయం అందిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. గత జగన్ ప్రభుత్వం 260 కోట్ల రూపాయలు వాహనమిత్ర పథకం కోసం ఖర్చు చేస్తే.. కూటమి ప్రభుత్వం 435 కోట్ల రూపాయలు ఇస్తోందని మంత్రి అనగాని తెలిపారు. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఒక చేత్తో పదివేలు ఇస్తూనే.. ÷న్‌ల ద్వారా 20,000 రూపాయలు దోపిడీ చేసిందని ఆరోపించారు. పెట్రోల్ డీజిల్ ధరలు అమాంతంగా పెంచి జగన్ ప్రభుత్వం ఒక్కో ఆటో డ్రైవర్‌పై ఏడాదికి రూ. 36 వేల భారం మోపిందని విమర్శించారు. అంతే కాకుండా.. ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్లపై విపరీతంగా చలాన్లు రాసి వేధించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P,
PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com